## పార్టీ మార్పుపై వైసీపీ మరో ఎంపీ కీలక వ్యాఖ్యలు

అమరావతి : వైసీపీ కీలక నాయకుడు విజయసాయి రెడ్డి తన రాజ్యసభ సభ్యాత్వానికి రాజీనామా చేసి సంచలనం సృష్టించాడు. అదే బాటలో మరో ఎంపీ కూడా పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలపై వైసీపీ ఎంపీ అయోధ్యరామిరెడ్డి స్పందించారు. తాను పార్టీ మార్పు వార్తలు అవాస్తవమని పేర్కొన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో అప్ అండ్ డౌన్స్ ఉంటాయని, ఎన్నికల్లో ఓడినప్పుడు వచ్చే ఒత్తిళ్లను తట్టుకుని నిలబడే వ్యక్తి అసలైన రాజకీయ నాయకుడని అన్నారు. ఎమ్మెల్సీలపై కూడా ఒత్తిడి ప్రభావం ఉంటుందని అన్నారు. విజయసాయి రెడ్డి ఎందుకు పార్టీకి రాజీనామా చేసిన విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పారని గుర్తు చేశారు.సాయిరెడ్డి ఒత్తిళ్లకు తలొగ్గే వ్యక్తి కాదు. ఆయన రాజకీయాలకు ఎందుకు దూరంగా ఉంటున్నారో ఆయన వ్యక్తిగతమని వెల్లడించారు. కష్టాలు వచ్చినప్పుడే పోరాటాలు చేయాలి. నిలబడాలి. అప్పుడే పార్టీ మనుగడ కొనసాగుతుందని అన్నారు. రాజకీయాల్లో నుంచి వచ్చిన వారికి కష్టాలు తెలుస్తాయి. ఇతర రంగాల నుంచి వచ్చిన వారికి ఆ కష్టాలు అంతగా తెలియవని పేర్కొన్నారు.

# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :290 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: బుధవారం 29-01-2025 | పేజీలు:4 వెల: 2.00

## ప్రపంచంలో ప్రజాశక్తి కంటే గొప్పదేదీ లేదని రుజువు చేసిన గడ్డ నల్లగొండ



హైదరాబాద్, ఈ ప్రపంచంలో ఏ శక్తి ప్రజా శక్తి గొప్పది కాదని, ఆ నిర్వహణ కంటే రుజువు చేసిన గడ్డ ఈ పోరాటాల నల్లగొండ (నల్లగొండ) అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. మంగళవారం నల్లగొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతు ధర్నా (రైతు ధర్నా) కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇయ్యాల ఇక్కడి నుంచి అధికారంలో ఉన్నోళ్లు చక్రవర్తుల లెక్క, రారాజుల లెక్క విర్రవీగుతున్నరని, తాను పోరాట వీరులంటున్నది వాళ్లను కాదని అన్నారు. అప్పటి నియంత పాలకుడికి వ్యతిరేకంగా, ధైర్యంగా పోరాటం చేసిన వారి గురించి మాట్లాడుతున్నానని చెప్పారు.'ప్రపంచంలో ఏ శక్తి గూడా ప్రజాశక్తి కంటే గొప్పది కాదు. అది రుజువు చేసిన గడ్డ ఈ పోరాటాల గడ్డ నల్లగొండ అని నేను గుర్తు చేస్తున్నాను. ఇయ్యాల అధికారంలోకి వచ్చినోళ్లు చక్రవర్తులు, రారాజుల లెక్క విర్రవీగుతున్నారు. వాళ్ల గురించి కాదు నేను చెబుతున్నది. ఆనాడు 'బండెనక బండి గట్టి.. పదహారు బండ్లుగట్టి ఏ బండ్లే పోతవ్ కొడుకో నైజాము సర్కరోడ' అని అప్పటి నియంతను నిలదీసిన గడ్డ నల్లగొండ. అప్పటి పోరాట వీరులను గురించి నేను మాట్లాడుతున్నాను. పోరాటానికి స్ఫూర్తి అయిన నల్లగొండ గడ్డకు వందనం. రైతు ధర్నాకు విచ్చేసిన ప్రతి నల్లగొండ రైతు బిడ్డకు శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా' అని కేటీఆర్ అన్నారు.ఆయన ఇంకా ఏమన్నారంటే.. 'సోదరుడు రసమయి బాలకిషన్ ఇక్కడికి వచ్చేటపుడు ఓ మాట చెప్పిండు. అన్న ఒక మాట నువ్వు నల్లగొండల తప్పకుండా యాది జెయ్యాలె అన్నడు. ఒకనాడు కేసీఆర్ స్వయంగా పాట రాసిండు. 'పక్కన కృష్ణమ్మ ఉన్న ఫలితమేమి లేకపాయె.. పాలమూరు, నల్లగొండ పంటలన్ని ఎండిపాయె' అంటూ నల్లగొండ దుస్థితి గురించి జలసాధన ఉద్యమ సమయంలో పాట రాసిన సంగతి గుర్తుచేసిండు. ఇంతలో నల్లగొండ ఫ్లోరైడ్ దుస్థితి గురించి కూడా కేసీఆర్ పాట రాసిన నిరంజన్ రెడ్డి గుర్తుచేసిండ్రు. 'సూడు సూడు నల్లగొండ.. గుండె నిండా ఫ్లోరైడ్ బండ' అంటూ పాట రాసిన సంగతి గుర్తుకు తెచ్చిండ్రు' అని కేటీఆర్.

## ఏకో ఫ్రెండ్లీ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,జనవరి28: శంకర్ పల్లి మండలం, ప్రొద్దుటూరులో ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్రెండ్లీ పార్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పలువురు నేతలు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. ప్రకృతి ప్రేమికుల కోసం నగర శివార్లలో నిర్మించిన అతిపెద్ద ఎకో ఫ్రెండ్లీ 'ఎక్స్ పీరియం' పార్క్‌ను ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయిలో రామ్‌దేవ్‌రావు 150 ఎకరాలలో ఏర్పాటు చేసిన పార్కులో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 25 వేల జాతులకు సంబంధించిన మొక్కలు ఉన్నాయి. అర్జెంటీనా, ఉరుగ్వే, మెక్సికో, సౌత్ అమెరికా, స్పెయిన్, ఇటలీ, న్యూగినియా, ఆస్ట్రేలియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాల నుంచి అరుదైన మొక్కలు, చెట్లు, రకరకాల స్టోన్స్, అందమైన శిలలు సేకరించి గార్డెన్‌ను ఏర్పాటు చేశారు. దీని కోసం సుమారు రూ. 150 కోట్లు ఖర్చు చేశారు. ఒక్కో శిల్పానికి రూ. 5 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఖర్చు చేశారు. 1,500 మంది కూర్చునేలా ఇండియాలోనే అతిపెద్ద హంపీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. 30 అడుగుల ఎత్తులో 20 స్టెయిన్ లెస్ స్టీల్ శిల్పాలు ఏర్పాటు చేసి వాటిని ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రూ. 50 కోట్లతో 12 ఎకరాలలో మ్యాన్‌మేడ్ బీచ్ ఏర్పాటు చేశారు. 40 గదులు, 20 కాటేజీలతో సుందరమైన సహజ రిసార్టు ద్వీపంగా తీర్చిదిద్దారు. పీవెడ్డింగ్, పోస్టు వెడ్డింగ్, ఫొటో షూట్‌లకు ఎక్స్‌పీరియంను రామ్‌దేవ్‌రావు ఎంతో శ్రమకోర్చి ఏర్పాటు చేశారు. దేశానికి గర్వకారణంగా, రాష్ట్ర ప్రతిష్టకు చిహ్నంగా, హైదరాబాద్‌కు ఐకానిక్‌గా ఎక్స్‌పీరియం ఉంటుందన్నారు.

### ఆదిశేషువు కరుణాకటాక్షాలు అందరిపైనా ఉండాలి.. రేవంత్

నాగోబా జాతర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో రెండో అతిపెద్ద ఆదివాసీ వేడుకలో ఆధ్యాత్మక వెలుగులు నింపే ఆదిశేషువు కరుణాకటాక్షాలు అందరిపైనా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. వనమే ఆలంబనగా అత్యంత నియమ నిష్టలతో ఆదివాసీలు అందరు జరుపుకునే వేడుక "నాగోబా జాతర" అని, గిరిజన సోదర, సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు అంటూ పేర్కొన్నారు. పుష్య అమావాస్య నాడు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో అంబరాన్నంటే ఈ ఆదివాసీ సంబురం తెలంగాణ సాంస్కృతిక వైభవమని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ఈ కీలక సందేశం విడుదల చేశారు.కాగా, నాగోబా జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన మహా జాతర ఇది. గోండుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక నాగోబా జాతర, ఆదివాసీ, గిరిజనులు ఈ జాతరను ఘనంగా జరుపుకుంటారు. ఇవాళ రాత్రి నాగోబాకు మెస్రం వంశీయులు మహాపూజ చేయనున్నారు. ఫిబ్రవరి 4 వరకు కేస్లాపూర్‌లో నాగోబా జాతర జరగనుంది. ఈ జాతరకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. దాదాపు 600 మంది పోలీసులు,100 సీసీ కెమెరాల నడుమ జాతరకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఈ జాతరకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తుంటారు.

## సుప్రీంకోర్టు డెడ్‌లైన్‌తో కొల్లేరులో మళ్లీ టెన్షన్

అమరావతి,జనవరి28: కొల్లేరు మళ్లీ టెన్షన్ పెడుతోంది. చేపల చెరువులు పట్టుకునేవారికి నిద్ర పట్టడంలేదు. సుప్రీం కోర్టు డెడ్‌లైన్‌తో రాజకీయ నాయకులకు సయితం దిక్కుతోచని పరిస్థితి వస్తోంది. కొల్లేరు అభయారణ్యం పరిధి, అక్రమ చెరువుల అంశం మరోమారు చర్చనీయాంశంగా మారింది. కొల్లేరులోని అక్రమ చెరువులను కొట్టేయాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో కొల్లేరు కబ్జాదారులు కంగు తిన్నారు. నిన్న మొన్నటి వరకు తమ చదరంగంలో కొల్లేరును పావుగా వాడుకున్న రాజకీయ పార్టీల పరిస్థితి ఇప్పుడు అయోమయోంలో పడింది. కొల్లేరు కాంటూరు పరిధిని తగ్గించాలని.. కొల్లేరు వాసులు దశాబ్దాలుగా చేస్తున్న వినతి సుప్రీం కోర్టు తాజా ఆదేశాలతో పుట్టదాఖలయ్యే పరిస్థితి కనిపిస్తోంది. కొల్లేరు రాజకీయ పార్టీలకు ఎప్పుడూ తరగని సొమ్ములిచ్చే అక్షయ పాత్రే. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా కొల్లేరు పరిధిలో ఉండే ఎమ్మెల్యేలు అక్రమంగా చేపల చెరువులు తవ్వడం, తద్వారా కోట్లాది రూపాయలు వెనకేసుకోవడం పరిపాటిగా మారింది. మరోవైపు చూస్తే ప్రతి రాజకీయ పార్టీ కొల్లేరు కాంటూరును కుదిస్తామంటారు. అధికారంలోకి వచ్చాక అధి మాపని కాదని వ్యవహరిస్తారు. 2006 వరకు కొల్లూరు వాసులకు ఈ సమస్య లేదు. తర్వాత ప్రారంభమైన ఈ సమస్య కొల్లేరు గ్రామవాసులకు ఉపాధి ఆహారం లేకుండా చేసింది. వేలాది మంది ప్రజలు వలసలకు దారి తీసింది. కొల్లేరులోని 77,138 ఎకరాలను అభయారణ్యంగా ప్రకటిస్తూ 1999లో అప్పటి టీడీపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఆ జీవో ప్రకారం ఎటువంటి ఆక్రమణలు అక్రమ చెరువు చేపలు ఉండకూడదు. జీవో జారీ చేసిన టీడీపీ ప్రభుత్వం దాన్ని అమలు చేయకుండా వదిలేయడంతో కొల్లూరు వాసుల ఉపాధికి, అక్రమ చెరువులకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు. అయితే 2006లో జీవో అమలు చేసే క్రమంలో అప్పటి వైఎస్సార్ ప్రభుత్వం కొల్లేరులోని అన్ని చెరువులను ధ్వంసం చేసింది. దాంతో ఆ చెరువులపై ఆధారపడిన కొల్లేరు వాసులకు ఉపాధి లేకుండా పోయింది. కొన్ని గ్రామాల ప్రజలైతే ఇతర రాష్ట్రాలకు చెరువుల్లో పని చేయడానికి వలస వెళ్లిపోయారు. కానీ 2009లో రానున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని అప్పటి వైఎస్ సర్కార్ కొల్లేరు అభయారణ్యాన్ని 5వ కాంటూరు నుంచి 3వ కాంటూరుకు కుదించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి అప్పటి యూపీఏ సర్కార్‌కు పంపింది. అలా తగ్గించడం వలన అభయారణ్యం విస్తీర్ణం దాదాపు 40 వేల ఎకరాలకు తగ్గి అవన్నీ పేదలకు అందుబాటులోకి వస్తాయనేది ఈ తీర్మానం సారాంశం. కేంద్ర రాష్ట్రాల్లో రెండోసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మీళ్లీ ఈ సమస్య ఎదురవ్వడంతో



అప్పటి పర్యావరణ మంత్రి జయరాం రమేష్ స్వయంగా కొల్లేరులో పర్యటించారు. తర్వాత ఆయన నియమించిన అజీజ్ కమిటీ కొల్లేరులో పర్యటించి కాంటూరు కుదింపు అంశంపై అధ్యయనం చేసింది. అదే కమిటీ కొన్ని నెలల తర్వాత కుదింపు సాధ్యం కాదని తేల్చింది. 2014, 2009 ఎన్నికల్లోనూ కాంటూరు కుదింపు అంశం తెరపైకి వచ్చింది. అన్ని పార్టీలు ఒకే తరహాలో కాంటూరును కుదించేస్తామంటూ హామీలు గుప్పించాయి. అయినా ఫలితాలు శూన్యం. 2024 ఎన్నికల్లో కొల్లూరు అంశం రాజకీయ పార్టీలకు తూరుపు ముక్కగా మారింది. 2019 ఎన్నికల్లో ఈ అంశానని జగన్ తన ఎన్నికల ఎజెండాలో ప్రధాన సమస్యగా ప్రస్తావించారు. ఒక్క అవకాశం ఇవ్వండి కాంటూరు పరిధిని తగ్గించి చూపిస్తానంటూ చెప్పడంతో అక్కడి ప్రజలు నమ్మారు. ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చిన జగన్ తర్వాత ఆ ఊసే ఎత్తలేదు. 2024 ఎన్నికల్లో వైసీపీ, టీడీపీలు కొల్లూరు ఓటర్ల ఓట్లు కోసం అన్ని ప్రయత్నాలు చేశాయి. ఈ విషయంలో కొల్లేరు వాసులు టీడీపీని నమ్మి ఆ పార్టీ పక్షాన నిలబడ్డారు. కూటమి అధికారంలోకి రావడంతో కొల్లేరు వాసులకు కాస్త ఊరటనిచ్చాయి. ఈ పరిస్థితుల్లో కొల్లూరు ఆక్రమణలపై సుప్రీం విచారణ చేపట్టింది. దాంతో అటవిశాఖ అధికారులు కొల్లేరులో అక్రమ చెరువులు ధ్వంసం చేయడం మొదలుపెట్టారు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన విచారణలో న్యాయస్థానికి న్యాయవాదులు వివరించారు. ఇంకా 17వేల ఎకరాల్లో అక్రమచెరువులు ఉన్నాయని కోర్టుకు విన్నవించారు. వాటిని కూడా మార్చిలోగా తొలగించాలని న్యాయమూర్తులు ఆదేశించగా ప్రస్తుత అధికారులు ఆ పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పుడు ఈ పరిణామాలు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజాప్రతినిధులకు మింగుడు పడని విధంగా మారింది.

## సూపర్ సిక్స్ పథకాలకు ఇక శుభం కార్డే




అమరావతి,జనవరి28: కూటమి ప్రభుత్వం ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలకు ఇక శుభం కార్డు పడ్డట్లే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు సోమవారం ఇచ్చిన ప్రజెంటేషన్ ఇందుకు నిదర్శనమని అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ ప్లాఫ్ అని ఎద్దేవా చేశారు. నీతి ఆయోగ్ రిపోర్ట్ ముందుపెట్టి, డబ్బులుంటేనే పథకాలని నీతి సూక్తులు చెప్పారని చంద్రబాబుపై షర్మిల మండిపడ్డారు. పథకాలు కావాలంటే ఆదాయం పెంచాలంటున్నారని.. మోకాలికి బోడి గుండుకు ముడిపెట్టినట్లుంది చంద్రబాబు తీరు అని విమర్శించారు. నమ్మి అధికారం ఇస్తే రాష్ట్ర ప్రజలను ఘోరంగా మోసం చేశారని ఆరోపించారు. 50 లక్షల మంది అన్నదాతలను వంచించారని.. 80 లక్షల మంది విద్యార్థులకు ద్రోహం చేశారని.. కోటిన్నర మంది మహిళలను మోసం చేశారని.. 50 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాలకు ఆర్థిక వెసులుబాటు లేదని, గత వైసీపీ ప్రభుత్వ ఆర్థిక విధ్వంసమే కారణమని చంద్రబాబు చెప్పారని షర్మిల గుర్తుచేశారు. జగన్ ఆర్థిక ఘోరమే నిదర్శనమని చెప్పే బాబు గారు.. ఎన్నికల్లో హామీలు ఇచ్చే ముందు తెలియదా ఈ ఆర్థిక విధ్వంసం, ఘోరమని నిలదీశారు. 'సూపర్ సిక్స్' పథకాల రూపకల్పనలో కనపడలేదా రాష్ట్ర ఆర్థిక భారమని ప్రశ్నించారు. రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పింది మీరే అని గుర్తుచేశారు. కూటమిని గెలిపిస్తే 100 రోజుల్లో గాడిన పెడతామన్నది మీరేనని.. తీరా ఓట్లు పడ్డాక ఇచ్చిన హామీలపై మడతపేచీ పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని, అప్పులు పుట్టడం లేదని సాకులు వెతకడం మాని.. పథకాల అమలుపై దృష్టి పెట్టాలని ఏపీ కాంగ్రెస్ తరఫున షర్మిల డిమాండ్ చేశారు. కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే మీరు.. రాష్ట్ర దీనస్థితిపై ప్రధాని మోదీని పట్టుబట్టాలన్నారు. పథకాలకు కావాల్సిన నిధులు ఇవ్వాలని అడగాలని.. నీతి ఆయోగ్ చెప్పినట్లుగా గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక అరాచకంపై వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆదాయం ఏ కోటకు మళ్ళిందో తేల్చాలన్నారు. పథకాలకు కేంద్రం డబ్బులివ్వకపోతే వెంటనే బీజేపీకి ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకోవాలని సూచించారు.

### శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్

తిరుమల,జనవరి28: శ్రీవారిని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ మంగళవారం దర్శించుకున్నారు. బుధవారం జీఎస్ఎల్వీ ఏఫ్-15 శాటిలైట్‌ని ప్రయోగించనున్న నేపథ్యంలో ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. నారాయణన్‌కు అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. వెంకన్నను దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం కొత్త మైలురాయిని చేరుకోబోతున్నట్లు ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. 1979లో శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో మొదటి ప్రయోగం నిర్వహించగా.. బుధవారం నిర్వహించే ప్రయోగం వందోదని ఇస్రో ఛైర్మన్ తెలిపారు. జీఎస్ఎల్వీ ఏఫ్-15 శాటిలైట్ అంతరిక్షంలోకి పంపడం ద్వారా నావిగేషన్‌ను సులభంగా వినియోగించుకునే అవకాశం లభిస్తుందని నారాయణన్ చెప్పారు. ఇప్పటివరకూ 433 విదేశీ ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచి ప్రయోగించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. రూ.4 వేల కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ఫ్యాడ్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.

## చంద్రబాబు కేసుపై పిటీషన్ : సుప్రీంకోర్టు స్ట్రాంగ్ వార్నింగ







న్యూఢిల్లీ,ఏపీ సీఎం చంద్రబాబుపై నమోదైన సీఐడీ కేసులను సీబీఐకి బదిలీ చేయాలంటూ దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. హైకోర్టు న్యాయవాది బాలయ్య దాఖలు చేసిన పిటిషన్ పూర్తిగా తప్పుడుదని భావించిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్ పై ఒక్కమాట మాట్లాడినా జరిమానా విధిస్తామంటూ హెచ్చరించింది.ఏపీ సీఎం చంద్రబాబుపై నమోదైన కేసులను సీబీఐకి బదిలీ చేయాలని కోరుతూ హైకోర్టు న్యాయవాది బాలయ్య సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. దీనిపై మంగళవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు పిటిషన్ వాదనలను తోసిపుచ్చింది. ఇది పూర్తిగా తప్పుడు పిటిషన్ గా భావిస్తున్నామని న్యాయమూర్తి జస్టిస్ బేలా త్రివేది అభిప్రాయపడ్డారు. ఇలాంటి పిటిషన్లను కూడా మీరు వాదిస్తారా? అంటూ పిటిషనర్ తరఫు వకల్తా పుచ్చుకున్న సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ ను నిలదీశారు. ఇలాంటి కేసుల్లో మీలాంటి సీనియర్లు హాజరవుతారని అస్సలు ఊహించలేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఒక్కమాట కూడా మాట్లాడొద్దంటూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.చంద్రబాబు ప్రతిపక్ష నేతగా ఉండగా, ఆయనపై స్కిల్ కేసు నమోదు చేసిన వైసీపీ ప్రభుత్వం 53 రోజుల పాటు జైలులో నిర్బంధించింది. ఆ తర్వాత ఎడాపెడా కేసులు నమోదు చేస్తూ అన్నింటిని దర్యాప్తు చేయాల్సిందిగా సీఐడీని ఆదేశించింది. అయితే విచారణలో ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో చంద్రబాబుకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆ తర్వాత రాజకీయ పరిణామలతో చంద్రబాబు ఏపీలో ఘన విజయం సాధించారు. అయితే ఆయన కేసులను సీబీఐకి బదిలీ చేయాలని హైకోర్టు న్యాయవాది పిటిషన్ దాఖలు చేయగా, ఆ పిటిషన్లకు విచారణ అర్హత లేదని సుప్రీంకోర్టు కొట్టివేసింది.

### బండిసంజయ్ దిష్టిబొమ్మ దహనం

రాజన్న సిరిసిల్ల, ప్రజా గాయకుడు గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండపల్లిలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తన ఆట, పాటలతో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన గద్దర్‌పై సంజయ్ నోరు పారేసుకోవడం సరైంది కాదన్నారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాగా, 'నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా బీజేపీ కార్యకర్తలు ఆందోళన చేస్తే.. నక్సలైట్లతో కలిసి ఎంతో మందిని గద్దర్ హత్య చేయించారు. అలాంటి వ్యక్తికి పద్మ అవార్డు ఎందుకు ఇవ్వాలి' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

## గద్దర్‌పై బీజేపీ నేత సంచలన వ్యాఖ్యలు..





అమరావతి, ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు పద్మ పురస్కారం ఇవ్వాలంటూ ప్రధాని నరేంద్ర మోడీకి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాయడంపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు..నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా బీజేపీ కార్యకర్తలు ఆందోళన చేస్తే.. నక్సలైట్లతో కలిసి ఎంతో మందిని గద్దర్ హత్య చేయించారు. అలాంటి వ్యక్తికి పద్మ అవార్డు ఎందుకు ఇవ్వాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించిన విషయం విదితమే కాగా.. ఇప్పుడు గద్దర్‌పై ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.. ఎల్‌టీటీ ప్రభాకరన్, నయీమ్‌తో గద్దర్‌ను పోల్చారు విష్ణువర్ధన్ రెడ్డి.. గద్దర్ కి పద్మ పురస్కారం ఇవ్వాలని ప్రధానికి సీఎం లేఖరాయడంపై స్పందించిన విష్ణవర్ధన్ రెడ్డి.. భారత రాజ్యాంగాన్ని విశ్వసించని వ్యక్తి గద్దర్ కి పద్మ పురస్కారం ఎలా ఇస్తారు? అని నిలదీశారు.అనేక మంది పోలీసులను చంపిన కేసులో కోర్టులకు తీరగలేనని రాష్ట్రపతికి గద్దర్ లేఖ రాసుకున్నారు.. గద్దర్ మావోయిస్టు లీడర్.. గద్దర్ కుమార్తె ఇప్పుడు కాంగ్రెస్ లో ఉన్నారు కాబట్టి గద్దర్ కు పద్మ పురస్కారం ఇవ్వాలా? అంటూ రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు విష్ణువర్ధన్‌రెడ్డి.. ఇక, రాజీవ్‌గాంధీని చంపిన వారికి రేవంత్ పద్మ పురస్కారం ఇవ్వమంటారా? అని నిలదీశారు..గద్దర్ కి LTT తీవ్రవాదులకు తేడా లేదన్న ఆయన.. మాజీ మావోయిస్టు ,రాజ్యాంగం వ్యతిరేకించిన వ్యక్తికి ఏ హోదా లో రేవంత్ రెడ్డి పద్మ అవార్డు అడుగుతున్నారు.. ఉగ్రవాదులకు కూడా రేవంత్ పద్మ అవార్డులు అడుగుతారా అని ప్రశ్నించారు.. గద్దర్ ను మావోయిస్టు అని గుర్తించింది కాం గ్రెస్ పార్టీ.. గద్దర్ ను చంపడానికి ప్రయత్నించింది కాంగ్రెస్ పార్టీ.. కానీ, తెల ంగాణ ముఖ్యమంత్రి పద్మ అవార్డుల గురించి అవగాహన లేకుండా మాట్లా డు తున్నారని విమర్శించారు.. పద్మ అవార్డుల ఎంపిక ప్రక్రియ కూడా తెలియని వాళ్లు రేవంత్ కి సలహాలు ఇస్తున్నట్లు ఉందని దుయ్యబట్టారు.. పబ్లిక్ డొమైన్ లో ఓటింగ్ ద్వారా కూడా పద్మ పురస్కారాలు ఇస్తారు.. దరఖాస్తులు చేయని మొగలయ్యకు పద్మ శ్రీ ఇచ్చారు.. భారత ప్రభుత్వం గుర్తించి రామయ్య పద్మ అవార్డు అందించిందని చెప్పుకొచ్చారు ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి.

సంపాదకీయం

బుధవారం 29-01-2025

# ప్రహసనంగా ఓటర్ల దినోత్సవం !

ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవం ఓ ప్రహసనంగా సాగుతోంది. దేశ ఓటర్లలో చైతన్యం కలిగించడంలో.. పక్కాగా ఆధార్ తరహాలో ఓటరు కార్డు అందించడంలో... కచ్చితంగా పౌరులంతా ఓట్లు వేసేలా చర్యలు తీసుకోవడం లో..ఎన్నికల సంఘం విఫలం అవుతూనే ఉంది. ఒక్క శేషన్ కాలంలో తప్ప ఎప్పుడు కూడా ఎన్నికల సంఘం పటిష్టంగా పనిచేయలేకపోయింది. ఎన్నికల సంఘం ఉందన్న బయం లేకుండా పోయింది. ఓట్లు నమోదు చేసుకోవడం మొదలు, ఓట్లను నిలబెట్టుకోవడం, అడ్రస్ మార్పించుకోవడం వంటివన్నీ ఓ ప్రహసనంగా మారాయి. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రభుత్వం ఏర్పడడానికి ఓటే ఆయుధం. కానీ ఆ ఓటు బలంగా, నిర్భయంగా వేయగలిగేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్నికల్లో 40,50 శాతం మించి ఓట్లు నమోదు కావడం లేదు. ఓటేయకున్నా ఫర్వాలేదన్న వాదన బలపడి పోయింది. ఓటేయకుంటే క్రమశిక్షణా చర్యలు లేవు. దేశంలో పక్కాగా ఓటు నమోదు..పక్కాగా ఓటరు కార్డు, ఓటేయకపోతే చర్యలు వంటివి ఉండాల్సిందే. అప్పుడే జాతీయ ఓటరు దినోత్సవానికి అర్థం ఉంటుంది. జాతీయ ఓటర్ల దినోత్సవాన్న ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వహిస్తున్నాయి. ప్రతి ఏటా జనవరి 25న భారతదేశం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటోంది. 1950లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తోంది. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేందుకు 2011 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు పోత్సహించేలా ఏటా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 'నైథింగ్ లైక్ ఓట్.. ఐ ఓట్ ఫర్ ష్యూర్' థీమ్‌తో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఓటేయకుండా ఉంటున్న వారిలో అత్యధిక శాతం యువతే అని గుర్తించాలి. దేశంలో యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు 2011లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రవేశపెట్టారు. చాలా మంది అర్హత గల యువత ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదని అప్పటి కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు చొరవ చూపింది. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని అప్పటి ప్రభుత్వం.. యువతను ఓటర్లుగా నమోదు చేయించడం, వారికి ఓటర్ గుర్తింపు కార్డులు మంజూరు చేయడంపై దృష్టి పెట్టింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం అమలు లోకి వచ్చిన రోజును ఒక ప్రత్యేక దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. దానికి జాతీయ ఓటర్ల దినోత్సవంగా నామకరణం చేసింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 25న వేడుకగా ఈరోజును క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. అయితే ప్రజల్లో నిర్లిప్తతత, రాజకీయాల ప్రమేయం వంటివన్నీ దీనిని నీరుగారుస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం. అందు కోసం ఈ రోజున వారికి ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, 18సంవత్సరాలు నిండిన యవతను ఓటర్లుగా నమోదు చేయిస్తుంటారు. అలాగే ఎన్నికల పక్రియలో వారంతా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం ఓటర్ల దినోత్సవ ప్రధాన లక్ష్యం. మొదటిసారి ఓటర్‌గా నమోదు చేసుకునే వారికి సహాయం చేయడం, నూతన ఓటర్ గుర్తింపు కార్డులు అందించడం వంటి పనులు అధికారులు చేస్తుంటారు. అలాగే ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేలా బహిరంగ ర్యాలీలు, చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఓటింగ్ పక్రియ, ఓటు ప్రభావం గురించి అవగాహన కల్పించే ప్రచారాలు చేస్తున్నారు. అలాగే అక్షరాస్యతను ప్రోత్సహించడంలోనూ జాతీయ ఓటర్ల దినోత్సవం కీలక పాత్ర పోషిస్తోంది. 'ప్రతి ఓటు లెక్కించబడుతుంది. మీ స్వంత ప్రజాస్వామ్యంలో ప్రేక్షకుడిగా ఉండకండి. మీ ఓటు హక్కును వినియోగించుకోండని జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ బలమైనది. ఓటు విలువైనది. ఇది అత్యంత పవిత్రమైనది. ప్రజాస్వామ్యంలో మనకు ఉన్న అత్యంత శక్తివంతమైన సాధనం ఓటు అన్న విషయాన్ని ఏటేటా గుర్తు చేస్తున్నా..భారతీయ ఓటర్లలో నిర్లిప్తత తొలగించలేకపోతున్నాం. ఓ మంచి నేతను ఎన్నుకో వాలంటే ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటిది. అందుకే ప్రజలు కూడా ఓటు విలువ తెలుసుకోవాలి. లేకుంటే ఎవరో కొందరు ఎన్నికవుతూ..మనమీద స్వారీ చేస్తుంటారు. మనం ఓటు వేయ కున్నా పాలకులుగా ఉంటారు. ఇదిలావుంటే ఎన్నికల సంఘం అధికార పార్టీకి కీలుబొమ్మగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల సంఘం పనితీరుపై భాజపా, కాంగ్రెస్‌ల మధ్య పోస్టల వార్ నడిచింది. ఈసీపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించగా.. కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేశారు. నిజానికి ఎవరు అధికారంలో ఉన్నా ఇసి పనిచేసుకునేలా చేయడం లేదు. వేలుపెట్టడం ఎక్కువైంది. జాతీయ ఓటర్ల దినోత్సవం అనేది శక్తిమంతమైన మన ప్రజాస్వామ్యానికి గుర్తు. ఇది ప్రతి పౌరుడికి తన ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశాన్ని కల్పిస్తుంది. మన భవిష్యత్తుకు ఇది ఎంతో ప్రాముఖ్యమైనది. ఈ విషయంలో ఎన్నికల సంఘం పనితీరును మెరుగు పర్చుకుని స్వతంత్రంగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి. పోలింగ్ పక్రియను ఆధునికీకరించడంతో పాటు ప్రజలు స్వేచ్ఛగా ఓటేసేలా, ఓటు నమోదును పద్ధతిగా చేసేలా ప్రక్రియను బలోపేతం చేసేందుకు ఈసీ కృషి చేయాల్సి ఉంది. అయితే గత పదేళ్లుగా భారత ఎన్నికల సంఘం పనితీరు క్షీణించిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఎవరెన్ని విమర్శలు చేసినా... మన ఎన్నికల పక్రియ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకొని, ఆదర్శంగా నిలిచిందనే చెప్పాలి. ప్రతి పౌరుడికి ఓటుహక్కు అనేది పట్టణస్థాయి నుంచి అట్టడుగు స్థాయి వరకు విస్తరించింది. మన ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి మన సంస్థల స్వతంత్రతను కాపాడుకోవడం ముఖ్యం. అందుకు మరింతగా ఇసి బలోపేతం కావాల్సిన అవసరం ఉంది.

# బలమైన బంధం దిశగా..!



న్యూఢిల్లీ,భౌగోళికంగానే కాదు... సంస్కృతి, నాగరికతల్లోనూ శతాబ్దాలుగా సన్నిహితమైన రెండు దేశాల మధ్య సహకారం సహజం. ఉమ్మడి ప్రయోజనాలూ అనేకం. ప్రయాణ, వాణిజ్యాలు చిరకాలంగా ఉన్నా, ఇప్పటి దాకా ఆ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో వెనుకబడ్డ భారత, ఇండొనేసియాలు దాన్ని చక్కదిద్దుకొనే పనిలో పడ్డాయి. ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో 4 రోజులు భారత్‌లో పర్యటించి, భారత 76వ గణతంత్ర దినోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనడం బలమైన బంధానికి పునరంకితమయ్యే వీలు కల్పించింది. అన్నీ సాకల్యంగా చర్చించు కొనే విలువైన అవకాశం వచ్చింది. మొత్తం 55 పేరాల తాజా ఉమ్మడి ప్రకటనలో ఇరుపక్షాలూ విస్తృత ద్వైపాక్షిక, అంతర్జాతీయ సహకారంపై ఏకస్వరంతో మాట్లాడడం అందుకు నిదర్శనం. భౌగోళికంగా, చారిత్రకంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా భారత్‌తో ఇండొనేసియా అను బంధం బలమైనది. చిత్రమేమిటంటే చిరకాలంగా బలమైన బంధమున్నా అది భారీ స్థాయిలో ప్రతి ఫలించినట్లు కనిపించదు. అగ్రరాజ్యాల అధికార రాజకీయాలకు వ్యతిరేకతతో, అలీనోద్యమంతో ఆది నుంచి ముడిపడిన ఈ ఉభయ దేశాలూ వలస పాలనానంతర ఆసియా ఖండంలో ద్వైపాక్షికంగానూ, నాయకత్వంలోనూ కలసి అడుగేయాల్సింది. అయితే, ప్రచ్ఛన్న యుద్ధకాలంలో ఢిల్లీ, జకార్తాలు దూరం జరిగాయి. ఈ నేపథ్యంలో ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో తాజా ఢిల్లీ పర్యటన ఆశావహ పరిణామం. ఉభయదేశాల మధ్య అనుబంధానికి అవసరమైన వ్యూహాత్మక ప్రేరణను ఈ పర్యటన అందించింది. భారత గణతంత్ర దినోత్సవ కవాతుకు ముఖ్య అతిథిగా ఇండొనేసియా అధ్యక్షులు హాజరవడం ఇది నాలుగోసారి. భారత్ తొలిసారి జరుపుకొన్న రిపబ్లిక్ డే వేడుకలకు 1950లో సైతం ఇండొనేసియా అధ్యక్షుడే (సుకర్ణో) ముఖ్య అతిథి. ఆపైన సుసిలో బమ్‌బాగ్ యుధోయోనో (2011), జోకో విడోడో (2018), ఇప్పుడు సుబియాంటో! గమనిస్తే, ఆగ్నేయాసియా దేశాలతో బలమైన స్నేహం 1990ల నుంచి భారత ప్రయత్నం.అందులో భాగంగా జకార్తా, ఢిల్లీల మధ్య దూరం క్రమంగా తగ్గసాగింది. చైనా వ్యూహాత్మక ప్రాబల్యానికి పగ్గం వేసేలా ఆగ్నేయాసియా దేశాలతో సంబంధాలను పెంపొందించుకోవాలని భారత్ 'ప్రాచ్యానికి ప్రాధాన్య విధానం' (యాక్ట్ ఈస్ట్ పాలసీ) చేపట్టింది. ఇండో –పసిఫిక్ ప్రాంతం కీలకమని గుర్తించింది. అయినా, ఇరు దేశాల భాగస్వామ్యం ఉండాల్సినంత లేదు. సుమత్రా, జావా... ఇలా 17 వేలకు పైగా ద్వీపాలతో కూడిన ఇండొనేసియా 28 కోట్లకు పైగా ప్రజలతో జనసంఖ్యలో ప్రపంచంలో నాలుగోది. దాదాపు 1.4 లక్షల కోట్ల డాలర్ల విలువైన ఆర్థిక వ్యవస్థతో వచ్చే 2030 నాటి కల్లా ప్రపంచంలోని 10 అగ్రశ్రేణి ఎకానమీల్లో ఒకటిగా నిలవడానికి ఉరకలు వేస్తోంది. ఈ దేశ వేలాది ద్వీపాలు హిందూ, పసిఫిక్ మహా సముద్రాల మధ్య వారధుల లాంటివి. ఇండొనేసియా సముద్ర జలాలు భారత్ సహా ఈ ప్రాంతంలో పలు దేశాల ప్రపంచ వాణిజ్యానికి ఆయువుపట్టు. సహజ వనరులు పుష్కలంగా ఉండే ఈ అతి పెద్ద ద్వీపసమూహ దేశంతో బంధం భారత ఆర్థికప్రగతికి కీలకమనీ, బంధాన్ని బలోపేతం చేసుకోవాలంటున్నది అందుకే!అధ్యక్షుడి తాజా పర్యటనలో ఆరోగ్యం, సాంప్రదాయిక వైద్యం, సముద్రయాన భద్రత, డిజిటల్ అభివృద్ధి, సాంస్కృతిక సహకారంపై 5 అవగాహనా ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. అలాగే, రక్షణ సహకారాన్ని పటిష్ఠం చేసుకోవాలన్న మాట ఉమ్మడి ప్రకటనలోనూ ప్రస్తావించారు. అయితే, భారత్ నుంచి బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థను ఇండొనేసియా కొననున్నదంటూ పర్యట నకు ముందు వార్తలు గుప్పుమన్నా, ఆ రకమైన ఒప్పందమేదీ జరగలేదు. ఇండో–పసిఫిక్‌లో అమెరికా– చైనా శత్రుత్వం, దక్షిణ%–% తూర్పు చైనా సముద్రాల్లో చైనా బిగిస్తున్న పట్టు లాంటి సున్నిత అంశాలు, వాటి భౌగోళిక రాజకీయ ప్రభావాలు చర్చకు వచ్చిందీ, లేనిదీ తెలియలేదు. ఆర్థికాభివృద్ధిలోనూ ఇరుపక్షాలూ చేయాల్సింది చాలా ఉంది. ప్రస్తుతం 3 వేల కోట్ల డాలర్లే ఉన్న రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని ద్విగుణం, బహుళం చేయాలి. రెంటి మధ్య రాకపోకలు, ఆదానప్రదానాల పెంపుదల, పారిశ్రామిక భాగస్వామ్యాలను పెంచుకోవాలి. అధ్యక్షుడి వెంట దాదాపు 100 మంది సభ్యుల వ్యాపార బృందం వచ్చినందున ఆ రంగంలో పురోగతి కనిపిస్తుందని ఆశించవచ్చు. ఇండో–పసిఫిక్ ప్రపంచ వివాదానికి కేంద్రమవుతున్న వర్తమాన పరిస్థితుల్లో ద్వైపాక్షిక,ప్రాంతీయ సహకారానికి ఉభయ దేశాలూ నడుంకట్టాలి. గత అక్టోబర్‌లో ఇండొనేసియా అధ్యక్షు డిగా పదవీ బాధ్యతలు చేపట్టి, ప్రస్తుతం ఆ దేశంలో అమితమైన ప్రాచుర్యం ఉన్న సుబియాంటో గద్దెనెక్కిన కొద్దికాలానికే భారత్‌లో పర్యటించడం ద్వైపాక్షిక సంబంధాలకు ఉత్ప్రేరకమే. ఇరు దేశాలు సన్నిహిత మిత్రులుగా, భాగస్వాములుగా కొనసాగాలని ఆయన అభిలషించడం గమనార్హం. 'ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య'కు మూలస్తంభమైన ఇండొనేసియా ప్రాంతీయ ఆర్థిక సమన్వయానికి, రాజకీయ, భద్రతా అంశాలకూ ముఖ్యమైనది. ఆ సంగతి భారత్ గమనంలో ఉంచుకోవాలి. బీజింగ్ కళ్ళతో, భౌగోళిక రాజకీయాల కోణం నుంచే జకార్తాతో బంధాన్ని చూడరాదు. ఇండొనేసియా సైతం ఆది నుంచీ అగ్ర దేశాలతో ఆచితూచి వ్యవహరిస్తోంది. ఆ సంగతి గుర్తించి, ఆ దేశంతో ద్వైపాక్షిక సహకారం వెల్లివిరిసేలా భారత్ కృషి చేయాలి. ఆసియాలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనేలా చూడాలి. పర్యటనతో రాజకీయ నాయకత్వం చొరవ చూపినందున ఇప్పుడిక అధికార యంత్రాంగం, దౌత్యవేత్తలు, పారిశ్రామిక భాగస్వాములు ఆచరణలో ముందుకు తీసుకుపోవాలి.

# బటెంగేతో కటేంగే!



హైదరాబాద్,తీరు మారకపోతే వేటు తప్పదు.. బీజేపీ అధిష్టానం తెలంగాణ నాయకులకు జారీ చేసిన హెచ్చరికతో కూడిన సందేశమిది. 'అహమేవ బ్రహ్మాస్మి'అనే వైఖరితో వ్యవహరిస్తున్న రాష్ట్ర నేతలకు, అంతర్గత విభేదాలను రాజేస్తున్న నాయకులకు ఆ పార్టీ అధిష్టానం హుకుం జారీ చేసింది. గత పార్లమెంట్ సమావేశాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన కీలక నాయకులతో ప్రధాని నరేంద్ర మోడీ సుమారు అరగంట సేపుసమావేశమయ్యారు. ఈ భేటీపై అనేక ఊహాగానాలు నడిచినా.. సారాంశం మాత్రం ఒక్కటే. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే అవకాశాలున్నప్పటికీ చేజేతులా జారవిడిచామని..ఇప్పటికైనా అంతర్గత విభేదాలు, వ్యక్తిగత ప్రయోజనాలు పక్కనబెట్టి సమైక్యంగా ముందుకు సాగకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని%శ% తెలంగాణలో అధికారమే లక్ష్యంగా అధిష్టానం తీసుకునే నిర్ణయాలను నీరుగార్చే విధంగా ఎవరైనా ప్రయత్నిస్తే ఇకపై ఊరుకునేది లేదని హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో బీజేపీ సంస్థాగత కూర్పు జోరందుకుంది. మండల, జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ దాదాపు పూర్తయింది. ఇక మిగిలింది రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక. అధ్యక్ష రేసులో పలువురు సీనియర్ల పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ అనుభవం, సమర్థత ప్రాతిపదికగా ఈటల రాజేందర్ వైపు అధిష్టానం మొగ్గు చూపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

మోడీ హెచ్చరిక వెనుక ఆంతర్యమేంటి ..?

2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒక సీటుతో సరిపెట్టుకున్న బీజేపీ,2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా నాలుగు ఎంపీ స్థానాలను గెలుచుకుంది. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ పార్టీలో కొత్త జోష్ తీసుకొచ్చారు. అప్పటి వరకు కేవలం నగరానికే పరిమితమైన బీజేపీని తెలంగాణలోని పల్లెలకు విస్తరించడంలో బండి సఫలీకృతులయ్యారు. దుబ్బాక, జిహెచ్‌ఎంసి ఎన్నికల ఫలితాలు పార్టీ శ్రే ణుల్లో నూతనోత్సాహాన్ని నింపాయి. అదే సమయంలో తెరాస లో ముసలం మొదలైంది. తెలంగాణ ఉద్యమంలో మొదటి నుం చి కేసీఆర్ కుడి భుజంగా వ్యవహరిస్తూ వచ్చిన ఈటల రాజేందర్ పై ప్రగతి భవన్ ఒక్కసారిగా యుద్ధమే ప్రకటించింది. రాష్ట్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయడమే కాదు, ఏకంగా ఈటలపై పలు ఆరోపణలు చేస్తూ కేసులు కూడా బనాయించింది కేసీఆర్ ప్రభుత్వం. దీంతో ఢిల్లీ పెద్దల భరోసా మేరకు ఈటల బీజేపీలో చేరారు.అప్పటికే దుబ్బాక, జిహెచ్‌ఎంసి ఫలితాలతో ఊపు మీదున్న బీజేపీ శ్రేణులకు హుజురాబాద్ ఉప ఎన్నిక మరో అవకాశంగా పరిణమించింది. అటు హుజురాబాద్ లో ఈటలను ఎలాగైనా ఓడించి, తనకు ఎదురొచ్చిన వారికి తెలంగాణలో రాజకీయ భవిష్యత్తు ఉండబోదని పార్టీలోని అసమ్మతి వర్గానికి హెచ్చరిక జారీ చేయాలని కేసీఆర్ సర్వ శక్తులు వినియోగించి యుద్ధ మైదానం సిద్ధం చేశారు. ఇంకా చెప్పాలంటే దళిత బంధు లాంటి ఒక ప్రత్యేక పథకాన్నే రూపొందించి ప్రధానాస్త్రంగా ప్రయోగించారు. అయినప్పటికీ ఈటల అనుభవం, వ్యక్తిగత ఛరిష్మాకు బీజేపీ అధిష్టానం అండదండలు, కార్యకర్తల బలం తోడవ్వడంతో కేసీఆర్ పాచికలు పారలేదు. హుజురాబాద్ ఉప ఎన్నికలో ఈటల విజయ దుందుభి మోగించారు.ఇదే పంథాను మునుగోడులో కూడా కొనసాగించి బీఆరెస్ కు ప్రత్యామ్నాయం తామేనని రుజువు చేసి.. ఇతర పార్టీల నుంచి కీలక నాయకులను చేర్చుకుని ఒక బలమైన శక్తిగా అసెంబ్లీ బరిలో నిలిచి అధికారం సాధించాలని బీజేపీ అధిష్టానం భారీ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం, బీజేపీలో చేరడం చకచకా జరిగిపోయాయి. ఓవైపు తెలంగాణలో అధికారం కోసం బీజేపీ అధిష్టానం భారీ వ్యూహరచన చేస్తుంటే మరోవైపు కొత్త నాయకుల చేరికలపై రాష్ట్ర బీజేపీలో అంతర్గతంగా విభేదాలు మొదలయ్యాయి. అదే సమయంలో అప్పటిదాకా పలువురు నాయకులను బీజేపీలోకి చేర్చుకోవడంలో కీలక పాత్ర వహించడమే కాదు..పార్టీ శ్రేణులను సమన్వయపరుస్తూ సంస్థాగత వ్యవహారాలను చక్కబెడుతూ వచ్చిన బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మంత్రి శ్రీనివాస్ ను పంజాబ్ కు బదిలీ చేశారు. దీంతో మునుగోడు ఉప ఎన్నికల్లో సమన్వయ లోపం ప్రధాన సమస్యగా మారింది.కేసీఆర్ పకడ్బందీ ప్రణాళికలకు బీజేపీ అంతర్గత విభేదాలు తోడవడంతో ఆ పార్టీకి మునుగోడులో ఓటమి తప్పలేదు. వెనువెంటనే జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించింది. దీంతో అటు కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నిండితే ఇటు బీజేపీలో మాత్రం వర్గపోరు తారాస్థాయికి చేరింది. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత పెద్ద ఎత్తున ఆయా పార్టీల నాయకులను చేర్చుకుని ఒక బలమైన శక్తిగా అసెంబ్లీ బరిలో దిగాలని భావించిన బీజేపీ అధిష్టానానికి రాష్ట్ర నాయకత్వ వైఖరి కొరకరాని కొయ్యగా పరిణమించింది. దీంతో అప్పటిదాకా బీజేపీలో చేరడానికి సంప్రదింపులు జరిపిన పలువురు కీలక నేతలు పార్టీలోని కొందరు నాయకుల తిరస్కార ధోరణిని చూసి వెనక్కి తగ్గారు. బీజేపీలోకి ఇతర పార్టీల నాయకుల్ని చేర్చుకోవాలని పలుమార్లు కేంద్ర నాయకత్వం సూచించినా రాష్ట్ర నాయకత్వం వాటిని పెడచెవిన పెట్టడమే కాదు.. కొంతమంది నాయకులను ప్రోటోకాల్ పేరిట అవమానించిన ఘటనలూ ఉన్నాయి. ఈ అవమానాలు కేవలం కొత్తవారికే పరిమితం కాలేదు. దశాబ్దాలుగా సంఘ్‌లో పనిచేసి జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహించిన వారికి సైతం రాష్ట్ర బీజేపీలో గౌరవం దక్కట్లేదని వాపోతున్న సీనియర్లు కూడా ఉన్నారు. ఈ సందిగ్ధ వాతావరణంలో కొత్త వారు పార్టీలో చేరాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామ క్రమంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా అప్పటికే బీజేపీలో చేరిన నాయకుల్లో అంతర్మధనం మొదలైంది. రాష్ట్ర పార్టీ వైఖరి ఇలాగే కొనసాగితే మళ్ళీ బీఆరెస్ కు అవకాశమిచ్చినట్టేనని నిర్ధారించుకున్న వారు అనివార్య పరిస్థితుల్లో కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు.బీజేపీ రాష్ట్ర నాయకత్వ ఈ అనాలోచిత దూకుడును త మకు అనుకూలంగా మార్చుకోవడానికి రేవంత్ కూడా కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు. ఆ క్రమంలో వచ్చిందే బీఆరెస్ %–% బీజేపీ ఒక్కటేననే వాదన. లిక్కర్ కుంభకోణంలో కవిత అరెస్ట్ తథ్యమని పదే పదే ప్రకటించిన బీజేపీ నాయకులను నిలదీస్తూ కాంగ్రెస్ విమర్శల దాడిని తీవ్రం చేసింది. కవిత అరెస్ట్ పై ఢిల్లీలో ఇరు పా ర్టీల మధ్య డీల్ కుదిరిందని, బీఆరెస్‌కు మరోసారి అధికారం ఇవ్వడానికే బీజేపీ అధ్యక్షున్ని మార్చారన్న కాంగ్రెస్ ఆరోపణకు అనుగుణంగా కొందరు బీజేపీ నాయకులే తెరవెనుక ప్రచారం చేయడం దీన్ని ఆ పార్టీ శ్రేణులూ విశ్వసించడం నాయకుల మధ్య వైషమ్యాలకు ప రాకాష్ట.అటు నిరంతరం వర్గ విభేదాలతో సతమతమయ్యే కాంగ్రెస్‌లో నాయకులంతా ఏకతాటిమీదికొచ్చి కలసికట్టుగా పని చేస్తుంటే.. ఇటు బీజేపీలో మాత్రం ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుని అంది వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. ఈ మొత్తం వ్యవహారాలను అధ్యయనం చేసిన బీజే పీ అధిష్టానం పెద్దలు ఈసారి సీరియస్ గా దృష్టి సారించినట్టు తెలుస్తోంది. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనైనా అధికారం సాధించాలనే పట్టుదలతో ప్రతి విషయా న్ని నిశితంగా పరిశీలిస్తున్నట్టు సమాచారం.

# ఒకరి కార్యాలయంపై మరొకరు దాడి

డెహ్రాడూన్,బీజేపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర ఎమ్మెల్యే మధ్య నెలకొన్న విభేదాలు తీవ్రస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఒకరి కార్యాలయంపై మరొకరు రాళ్లు రువ్వడంతోపాటు కాల్పులు జరుపుకున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీజేపీ పాలిత ఉత్తరాఖండ్‌లోని రూర్కీలో ఈ సంఘటన జరిగింది. బీజేపీ మాజీ ఎమ్మెల్యే కున్వర్ ప్రణవ్ సింగ్ ఛాంపియన్ ఆదివారం తుపాకులు చేతపట్టి తన అనుచరులతో కలిసి ఖాన్‌పూర్ స్వతంత్ర ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కున్వర్, ఆయన అనుచరులు అక్కడ హంగామా చేశారు. ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ కార్యాలయంపై కాల్పులు జరుపడంతోపాటు రాళ్లు రువ్వి దుర్భాషలాడారు. కాగా, ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ కూడా ధీటుగా స్పందించారు. తన అనుచరులతో కలిసి కున్వర్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ రాళ్లు రువ్వడంతోపాటు పిస్టల్‌తో కాల్పులు జరిపి దూషించారు. ఇంతలో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పరస్పరం ఫిర్యాదులు చేసుకున్న మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారు. మరోవైపు ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ శనివారం రాత్రి లంధౌరాలోని తన భవనంపై దాడి చేశాడని, తనను దుర్భాషలాడినట్లు బీజేపీ మాజీ ఎమ్మెల్యే కున్వర్ ప్రణవ్ సింగ్ ఛాంపియన్ ఆరోపించారు. దీనిపై స్పందించిన తనను పోలీసులు అరెస్ట్ చేశారని, ఇది అన్యాయమని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా తాను పోరాడతానని అన్నారు. కాగా, బీజేపీ మాజీ ఎమ్మెల్యే కున్వర్ ప్రణవ్ సింగ్ ఛాంపియన్, ఇండిపెండెంట్ ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ మధ్య చాలా కాలంగా విరోధం నెలకొన్నది. దీంతో ఒకరిపై మరొకరు ఆరోపించుకోవడంతోపాటు సోషల్ మీడియాలో విమర్శించుకోవడం ఈ ఘర్షణకు దారి తీసింది. ఈ నేపథ్యంలో వారిద్దరి వద్ద ఉన్న పిస్టల్స్ లైసెన్స్ రద్దు కోసం జిల్లా మేజిస్ట్రేట్‌కు సిఫార్సు చేస్తామని పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. మరోవైపు వీరి మధ్య ఘర్షణకు సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# మారుమూల గ్రామాల్లో తాగునీటికి అవస్థలు

న్యూఢిల్లీ,మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి సుమారుగా 78 ఏళ్లు పూర్తయ్యింది. ఈ ఎనిమిది దశాబ్దాల్లో దేశంలో ఎంతో అభివృద్ధి జరిగింది. దాదాపు అన్ని రంగాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయి. అయితే వివిధ రాష్ట్రాల్లోని కొన్ని మారుమూల గ్రామాలకు మాత్రం ఇంకా అన్ని రకాల అభివృద్ధి ఫలాలు అందలేదు. ఇప్పటికీ సరైన రవాణా సౌకర్యం, తాగునీటి వసతి లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన చిల్కపల్లి గ్రామం కూడా ఆ కోవకు చెందినదే. చిల్కపల్లి గ్రామానికి రవాణా, తాగునీటి సంగతి దేవుడెరుగు.. ఇప్పటిదాకా కనీసం విద్యుత్ సౌకర్యం కూడా లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏళ్ల తర్వాత ఇప్పుడు ఆ గ్రామం విద్యుత్ వెలుగులకు నోచుకున్నది. బీజాపూర్ జిల్లా కలెక్టర్ సంబిట్ మిశ్రా ఈ నెల 23న చిల్కపల్లి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించారు. దాంతో చిల్కపల్లి గ్రామ ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. చాన్నాళ్ల తర్వాత తమ ఇళ్లలో విద్యుత్ వెలుగులను చూసుకుని సరికొత్త అనుభూతి చెందుతున్నారు. జనవరి 23 నుంచి చిల్కపల్లి గ్రామానికి విద్యుత్ వెలుగులు మొదలయ్యాయని సంబిట్ మిశ్రా చెప్పారు. నియాద్ నెల్నార్ పథకం కింద ఆ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ పథకం కింద విద్యుత్ సౌకర్యం పొందిన ఆరో గ్రామం చిల్కపల్లి అని మిశ్రా వెల్లడించారు.

# ఇంత అలసత్వమా?

ముంబై:ప్రముఖ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి కేసులో ముంబై పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఘటన జరిగి రెండ్రోజులు గడిచినప్పటికీ.. ఇప్పటికీ నిందితుడి ఆచూకీ కనిపెట్టలేకపోయారు. మరోవైపు.. నిందితుడు మాత్రం పక్కాగా తప్పించుకుంటూ తిరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో ముంబై పోలీసులపై ఇటు సినీవర్గాల, అటు రాజకీయ వర్గాల నుంచి విపరీతమైన ఒత్తిడి నెలకొంది. ఘటన జరిగి 50 గంటలు దాటిపోయినా.. నిందితుడిని, అతనితో సంబంధం ఉన్నవాళ్లెవరినీ పోలీసులు ట్రేస్ చేయలేకపోయారు.

సెలబ్రిటీల విషయంలోనే ఇలా ఉంటే.. మా పరిస్థితి ఏంటని? సాధారణ ప్రజలు సైతం ప్రశ్నిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకవైపు సోషల్‌మీడియాలో ముంబై పోలీసులపై విమర్శలు వెల్లువెత్తుతుండగా.. మరోవైపు నిందితుడు తప్పించుకుంటున్న తీరూ పోలీసులను మరింత ఇబ్బందికి గురి చేస్తోంది. తాజాగా సైఫ్‌పై దాడి చేసిన దుండగుడికి సంబంధించిన మరో ఫొటో బయటకు వచ్చింది. దాడి జరిగిన రోజు.. తల కవర్ అయ్యేలా బ్లాక్ టీ షర్ట్ వేసుకున్నట్లుగా ఫొటోలను తొలుత మీడియాకు పోలీసులు విడుదల చేశారు. ఆపై కొన్నిగంటల వ్యవధిలో విడుదల చేసిన ఫుటేజీలో బ్లూ షర్ట్ కనిపించింది. ఇప్పుడు తాజాగా రిలీజ్‌చేసిన ఫొటోల్లో పసుపు రంగు దుస్తుల్లో కనిపించాడు. బాంద్రా రైల్వే స్టేషన్ సమీపంలోని దొరికిన సీసీటీవీ ఫుటేజీ దృశ్యాలుగా తెలుస్తోంది. దీంతో.. అక్కడ రైలెక్కి నగరంలోని మరో చోటుకి నిందితుడు పారిపోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు ఘటన జరిగిన కొన్ని గంటలకు ఓ దుకాణానికి వెళ్లి హెడ్‌ఫోన్స్ కొన్న వీడియో ఒకటి ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ క్రమంలో ముంబైలోని అన్ని రైల్వే స్టేషన్ల వెంట సీసీకెమెరాలను జల్లెడ పడుతున్నారు. ప్రస్తుతానికి నిందితుడి కోసం గాలింపు చేపడుతున్న బృందాల సంఖ్యను 35కి పెంచారు.

ప్రత్యక్ష సాక్షి కథనం ప్రకారం..

దుండగుడ్ని తొలిగా చూసింది సైఫ్ ఇంట పని చేసేవాళ్లు. దీంతో బాంద్రా పోలీసులు వాళ్ల నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. నిందితుడి గురించి ఆనవాళ్లను వాళ్ల నుంచి సేకరించారు. సుమారు 35–40 ఏళ్ల మధ్య వయసు ఉండొచ్చని, ఐదున్నర అడుగుల ఎత్తు, ఛామనఛాయ రంగు ఉన్నట్లు వెల్లడించారు. ఇక.. దాడిపై సైఫ్ భార్య కరీనా కపూర్‌తో పాటు ఇతర కుటుంబ సభ్యుల నుంచి కూడా పోలీసులు వాంగ్మూలం సేకరించారు.

అది అరెస్ట్ కాదు!

సైఫ్‌పై దాడి ఘటన కేసులో ముంబై పోలీసులు ఇప్పటికే వందకుపైగా మందిని విచారించారు. క్రిమినల్ రికార్డులు ఉన్న మరికొందరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఓ కార్పెంటర్‌ను పోలీసులు విచారణ కోసం తీసుకొచ్చారు. అయితే సైఫ్ కేసులో నిందితుడు అరెస్ట్ అయ్యాడంటూ.. మీడియా హడావిడి చేసింది. అయితే అతను కేవలం అనుమానితుడు మాత్రమేనని, కేవలం విచారణ జరిపి వదిలేశామని,ఈ కేసులో ఇంతదాకా ఎలాంటి అరెస్ట్ చేయలేదని, అలాంటిది ఏమైనా ఉంటే తామే స్వయంగా ప్రకటిస్తామని ముంబై పోలీసులు స్పష్టత ఇచ్చారు. మరోవైపు ఈ కేసులో వస్తున్న విమర్శలను సీఎం దేవంద్ర ఫడ్నవీస్ ఖండించారు. పోలీసులు అన్నికోణాల్లో.. అన్నివిధాలుగా దర్యాప్తు చేస్తున్నారని, త్వరలోనే నిందితుడిని పట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ట్రంప్ సంతకంతో ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త ట్విస్ట్

హైదరాబాద్,అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంతకంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు తిరగనుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతోపాటు శ్రవణ్ రావులను అమెరికా ప్రభుత్వం డిపోర్ట్ చేయనుంది. అమెరికాలో వలసదారులు, క్రిమినల్ కేసులో నిందితులను ఆయా దేశాలకు అప్పగించాలని ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాకు రెడ్ కార్నర్ లెటర్లను హైదరాబాద్ పోలీసులు పంపనున్నారు. ఇప్పటికే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు కోర్ట్ అరెస్ట్ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. వీరిద్దరిని ఇండియాకు రప్పించేందుకు తాజా పరిస్థితిని అనుకూలంగా మార్చుకునేందుకు పోలీస్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వీరిపై బ్లూ, రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. పాస్‌పోర్టు రద్దు, రెండు దేశాల మధ్య నేరస్తుల ఒప్పందం సంబంధించిన లేఖలను పోలీసులు మరోసారి పంపనున్నారు. ఇప్పటికే ఇద్దరిపై ఎల్ఓసీలు జారీ చేయడంతో ఇండియాలో అడుగుపెట్టగానే హైదరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఫోన్ టాపింగ్ కేసులో ఏ1గా ప్రభాకరరావు, ఏ6 గా శ్రవణ్ రావు ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధకిషన్ రావు, అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు , డీఎస్పీ ప్రణీత్ రావులను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఒక కీలకమైన ఫైలుపై సంతకం చేశారు. అమెరికాలో తలదాచుకున్న ఇతర దేశాలకు చెందిన నేరస్తులు, క్రిమినల్ కేసులో నిందితులను ఆ దేశాలకు అప్పగించాలని ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని ఆ ఫైల్‌పై సంతకం కూడా చేశారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇండియా వదిలి అమెరికాలో ఉన్న ఏ1 నిందితుడు ప్రభాకర్‌రావు, ఏ6 నిందితుడు శ్రవణ్‌రావులను ఇండియాకు అప్పగించేందుకు అమెరికా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్ పోలీసులు చాలా సార్లు అమెరికా ప్రభుత్వానికి లేఖలు రాశారు. వారిద్దరిని తమకు అప్పగించాలని రెడ్ కార్నర్ నోటీసును కూడా జారీ చేశారు. వారి పాస్‌పోర్టులను కూడా రద్దు చేయాలంటూ అమెరికా ప్రభుత్వానికి పలు మార్లు లేఖలు రాశారు హైదరాబాద్ పోలీసులు. ఈ క్రమంలో ట్రంప్ సంతకంతో వచ్చే వారం పదిరోజుల్లో ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు ఇండియా అప్పగిస్తే ఈ కేసులో కీలక అంశాలు బయటపడే అవకాశం ఉంది. ఇరు దేశాల మధ్య నేరస్తుల ఒప్పందం చట్టం ప్రకారం మరోసారి అమెరికా ప్రభుత్వానికి హైదరాబాద్ పోలీసులు లేఖ రాసే అవకాశం ఉంది. ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావులకు నాంపల్లి కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ అంశాలపై పూర్తిస్థాయిలో అమెరికా ప్రభుత్వానికి హైదరాబాద్ పోలీసులు లేఖ రాసే అవకాశం ఉంది.

# పెరుగుతున్న రద్దీ

ప్రయాగ్‌రాజ్,మహాకుంభమేళాలో రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా భక్తులు తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. దీంతో రోజురోజుకూ రద్దీ పెరుగుతోంది. ఇప్పటికే కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు . ఇన్ని రోజులు ఒక లెక్క. ఈ నెల 29న పోటెత్తే రద్దీ మరో లెక్క. జనవరి 29 ఈసారి మహాకుంభమేళలో ప్రత్యేకం కానుంది. ఇప్పుడు అన్ని దారులు పవిత్ర ప్రయాగ్ రాజ్ వైపే.. భక్త జనసంద్రానికి తీరమా.. అన్నట్టుగా త్రివేణి సంగమం సకల జనుల సందడితో కిక్కిరిసిపోతుంది.. ఈ నెల 13న మొదలైన మహాకుంభమేళ వచ్చే నెల 26 వరకు కొనసాగుతోంది. విభుడు, దేవాదిదేవతలు దివి నుంచి దిగి వచ్చే అమృత కాలమే మహా కుంభమేళ. ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరా లు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. జనవరి 29 ఈసారి మహాకుంభమేళలో అద్వితియమైన రోజు. బుధవారం మాఘమాస మౌని అమావాస్య మహిమాన్వితమైన సుదినంగా చెబుతున్నారు. మహాకుంభ మేళలో స్నానమాచరించ డమే ఎంతో పుణ్యం. ఇక మాఘ మాస మౌని అమావాస్య కలిసొచ్చిన వేళ.. గంగా స్నానం చేస్తే మరెంతో పుణ్యం. దానాలు చేస్తే జన్మ ధన్యం అనేది భక్తుల విశ్వాసం.. మౌని అమావాస్య రోజున అందరూ షాహి స్నాన్ ఆచరిస్తారు..మౌని అమావాస్య ధ్యానానికి జ్ఞానానికి చిహ్నం. ఆరోజు మౌనంగా వుంటూ ..పరమేశ్వుడిని ధ్యానిస్తూ పవిత్ర గంగా స్నానంచేసి పితృదేవుళ్లకు నీరాజనాలు అర్పిస్తారు. తద్వారా పూర్వీకులకు సద్గతులు కలగడం సహా అందరికీ సకల శుభాలు కలుగుతాయంటారు పండితులు. మహాకుంభ మేళానే ఎంతో మహిమాన్వితం. ఇక ఈసారి మౌని అమావాస్య కలిసిరావడం మరెంతో శుభప్రదం.. ప్పటికే మహా కుంభ మేళాలకు కోట్లలో తరలి వస్తున్నారు భక్తులు.ఇక మాఘ మాస మౌన అమావాస్య ఒక్కరోజే పది కోట్లకు మంచి భక్తులు తరలి వస్తారనేది అంచనా. మౌన అమావాస్య కోసం భారత రైల్వే 150 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఎవరికీ ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా యూపీ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఈసారి ప్రయాగ్ రాజ్‌లో యువతరం జోరు వెల్లి విరుస్తోంది. ఎక్కడ చూసినా యువోత్సాహం కనిపిస్తోంది. పీఠాధిపతులు, సన్యాసులు, నాగా సాధువులు, పెద్దవాళ్లకు దీటుగా యువత కన్పిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో కుంభమేళలో పాల్గొంటున్నారు. కుంభమేళాకు వస్తున్న యువత గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు.. దేశంలోని యువత తమ ఆచార సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడతాయని ప్రధాని మోడీ అన్నారు.

# కమల విలాసం...

హైదరాబాద్,కేంద్రంలో అధికారంలో గత పదేళ్ళుగా ఉన్న బీజేపీ సినీ తారల మీద ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది. వారికి అర్హత ఉన్నా అవార్డులు దక్కకపోవడాన్ని గమనిస్తూ వాటిని సరైన సమయంలో అందజేయడం ద్వారా తారల అభిమానాన్ని పొందుతోంది.తమిళనాడులో చూస్తే రజనీకాంత్ కి పద్మ విభూషణ్ 2017లో బీజేపీ ప్రభుత్వం ప్రకటించింది. ఆ తరువాత ఆయనకు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుని కూడా ప్రకటినించి. గత ఏడాది మరణించిన తమిళనాడు స్టార్ డీఎండీకే పార్టీ ప్రెసిడెంట్ అయిన విజయ్ కాంత్ కి మరణాంతరం పద్మభూషణ్ ని ప్రకటించింది. ఆయనకు ప్రత్యేకంగా అభిమానం గణం ఉంది. అలాగే ఆయన పార్టీ క్యాడర్ కూడా బలంగా ఉంది. దాంతో బీజేపీ ఆయన అభిమానులను తిప్పుకునే ఎత్తుగడగా ఇలా చేసింది అని అంటున్నారు.ఇక ఇపుడు చూస్తే తమిళ స్టార్ అజిత్ కుమార్ కి పద్మ భూషణ్ అవార్డుని కేంద్రం ప్రకటించింది. ఆయన మూడు దశాబ్దాలుగా సూపర్ స్టార్ గా తమిళనాడులో ఉన్నారు. ఆయన 1991లో ప్రేమ పుస్తకం అనే తెలుగు సినిమా ద్వారానే వెండి తెరకు పరిచయం అయ్యారు. ఆయనకు అక్కడ మంచి ఫాలోయింగ్ ఉంది.దాంతో దీని మీద అక్కడ మరో సూపర్ స్టార్ కొత్తగా పార్టీ పెట్టి రాజకీయాల్లోకి వస్తున్న విజయ్ ఫ్యాన్స్ అయితే ఫైర్ అవుతారు. తమ హీరో రాజకీయాల్లోకి వస్తున్న వేళ తోటి స్టార్ కి పురస్కారం ఇవ్వడం రాజకీయమేనని

# బ్రాండ్ ఇమేజ్ ఇదేనా?



ఒక నగరానికి 'బ్రాండ్ ఇమేజ్' సృష్టిస్తానని అధికారంలో ఉన్న నాయకులు అంటే గనుక.. ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తాయి. కొత్త నిర్ణయాలు వస్తాయని, కొత్త ఆధునిక నగరాలు ఏర్పడుతాయని, నగర రూపకల్పనలోనే ఆధునికత, సాంకేతికత మేళవింపు జరుగుతుందని.. ఇలా రకరకాలుగా ప్రజలు ఆశలు పెంచుకుంటారు? కానీ కేవలం ప్రణాళిక లోపం వలన.. నగరంలోని అందమైన ప్రాంతాలను కూడా మురికివాడలుగా మార్చేసే ఉద్యమాన్ని ప్రభుత్వం చేపడుతుందని గానీ, అలా జరుగుతూ ఉంటే ప్రేక్షకపాత్ర వహిస్తుందని గానీ ప్రజలు ఆశించరు. అలా జరిగితే వారు బాధపడడం, ఇబ్బంది పడడం మాత్రమే కాదు– ఆగ్రహిస్తారు కూడా!తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రాజకీయంగా ఓనమాలు దిద్దుతున్న రోజుల్లోనే హైదరాబాదు నగరానికి ఒక బ్రాండ్ గా రూపుదిద్దుకున్న ప్రాంతాలు ఇవాళ మురికివాడల్లా మారుతున్నాయి. ప్రభుత్వ నిర్లిప్త ధోరణి.. ప్రజలకు చిరాకు తెప్పిస్తోంది. ప్రభుత్వం తీరు, ప్రణాళిక లేని అవకతవక పాలన పోకడలపైనే ఈ వారం గ్రేట్ఆంధ్ర కవర్ స్టోరీ 'బ్రాండ్ ఇమేజ్ ఇదేనా?'అధికారంలోకి ఎవరు వచ్చినా సరే.. తమ ముద్ర ఉండాలని అనుకుంటారు. ఇది కేవలం ప్రజలకు తాము ఏదో ఒకటి చేసేయాలనే కోరిక, తృష్ణ మాత్రమే కాదు. రాజకీయంగా భవిష్యత్తులో మళ్లీ మళ్లీ విజయాలు సాధించడానికి అవసరమైన పునాది వేసుకోవడానికి కూడా ఇది అవసరం అని నమ్ముతారు. పరిపాలనలో తమ ముద్ర చూపించాలని అనుకోవడం చాలా మంచిది. దాని వలన.. ప్రజా సంక్షేమంఅభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ కొత్త కొత్త సృజనాత్మక ఆలోచనలతో ప్రభుత్వాలు ముందుకు వెళ్లడం జరుగుతుంది. అదే సమయంలో.. ప్రధాన నగరాల మీద కూడా తమ ముద్ర చూపించాలనే తాపత్రయం కూడా ఉంటుంది. ఈ తాపత్రయం రకరకాలుగా వక్రమార్గాలు పడుతూ ఉంటుంది.హైదరాబాదు వంటి నగరానికి 'బ్రాండ్ ఇమేజ్ సృష్టిస్తాం' అని రేవంత్ రెడ్డి గానీ, ఆయన మంత్రివర్గ సహచరులు గానీ ప్రకటించినప్పుడు కొంత ఆశ్చర్యం అనిపిస్తుంది. హైదరాబాదు నగరానికి కొత్తగా ఎలాంటి బ్రాండ్ ఇమేజ్ ను సృష్టిస్తారు? అనే సందేహంతో కూడిన ఆశ్చర్యం అది. ఎందుకంటే.. హైదరాబాదు అంటేనే నాలుగువందల ఏళ్లు దాటిన మహానగరంగా దేశవ్యాప్తమైన గుర్తింపు ఉంది. ప్రపంచపటంలో కూడా హైదరాబాదుకు ఒక నిర్దిష్టమైన స్థానం ఉంది.హైదరాబాదుకు సాంస్కృతిక వైభవ చిహ్నంగా, పెద్ద నగరాల్లో ఒకటిగా మాత్రమే కాదు వ్యాపారాల పరంగా, ఐటీ కేంద్రంగా, సినీ నిర్మాణం పరంగా ఇంకా అనేక విధాలుగా కూడా బ్రాండ్ ఇమేజ్ ఆల్రెడీ ఉంది. కొత్తగా ఎలాంటి బ్రాండ్ ఇమేజ్ తయారు చేస్తారు. ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను పద్ధతిగా కాపాడుతూ.. మరింతగా.. పెంచితే చాలు కదా అనే భావన కలుగుతుంది. కానీ.. నగరానికి కొత్త బ్రాండ్ ఇమేజ్ సృష్టిస్తాం అని ప్రకటించుకునే నాయకులు.. అలాంటి ప్రకటనల ద్వారా, లేదా అలాంటి ప్రయత్నాల ద్వారా తమకు తాము బ్రాండ్ క్రియేట్ చేసుకోవడానికి ఆరాటపడుతున్నారనేది స్పష్టం.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే ప్రయత్నాల్లో ఉన్నారు. హైదరాబాదు ఇప్పటికే చాలా అభివృద్ధి చెందిన నగరం.. సింపుల్ గా చెప్పాలంటే.. ఇక్కడి నగర జీవుల జీవన ప్రమాణాలను కాపాడడం, మరింత సులువుగా మార్చడమే ఈ నగర బ్రాండ్ ఇమేజ్ ను పరిరక్షించడం అవుతుంది. కొత్తగా ఏమీ చేయాల్సిన అవసరం కూడా లేదు. కానీ.. రేవంత్ రెడ్డి తన ముద్ర చూపించాలని అనుకుంటున్నారు. అందుకోసం చేస్తున్న ప్రయత్నాలే రకరకాలుగా పక్కదారి పట్టిపోతున్నాయి.కొన్ని పాతనిర్ణయాలను గమనిస్తే.. హైటెక్ సిటీ రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు మెట్రో ఎక్స్‌టెన్షన్ కు కేసీఆర్ ప్రభుత్వం గతంలో చర్యలు తీసుకుంది. ఈ నిర్మాణానికి కేసీఆర్ శంకుస్థాపన కూడా చేశారు. రేవంత్ రెడ్డి సీఎం కాగానే దీనిని పూర్తిగా మార్చేశారు. నగరానికి రెండో చివర్న ఉండే నాగోలు నుంచి ఎయిర్ పోర్ట్ కు మెట్రో పొడిగింపుకు ప్లాన్ చేసి, అమలు చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. హైటెక్ సిటీ అనేది నగరంలో ఐటీ కేంద్రంగా స్థిరపడిన ప్రాంతం. విమానాశ్రయం వెళ్లే అవసరాలు అధికంగా ఉండే జనసాంద్రత గల ప్రాంతం అని కూడా అనుకోవచ్చు.బంజారా హిల్స్, జూబిలీ హిల్స్ వంటి ప్రాంతాలు కూడా ఈ వైపునే ఉంటాయి. కానీ.. ఇదేమీ పట్టించుకోకుండా.. నాగోలు ఎల్బీనగర్ చాంద్రాయణ గుట్ట, మైలార్ దేవ్ పల్లి ప్రాంతాల మీదుగా మెట్రో పొడిగింపును ఎలా అర్థం చేసుకోవాలి? తన ముద్ర చూపించుకోవాలనే తాపత్రయం తప్ప.. ప్రజలకు నిజంగా ఉపయోగకరమా లేదా అనే దృష్టి ఉన్నట్టుగా కనిపించదు.

### బ్రాండ్ ను కాపాడుతున్నారా?

హైటెక్ సిటీ అనేది హైదరాబాదునగరంలో మోస్ట్ హేపెనింగ్ ప్రాంతాల్లో ఒకటి. ఇక్కడి బ్రాండ్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ రీతిగా కాపాడుతోంది? అనే సందేహాలు ప్రజలకు కలుగుతుంటాయి. ప్రధానంగా.. ఐటీ కార్యాలయాలు క్రిక్కిరిసి ఉండే హైటెక్ సిటీ ప్రాంతంలో పగలు పర్యటిస్తూ ఉంటే, ఆ భవనాలను అక్కడి కార్యాలయాలను గమనిస్తూ ఉంటే.. కొత్తగా వచ్చిన వారికి ఏదో విదేశాల్లో తిరుగుతున్నాం అనే భావన కలిగినా కూడా ఆశ్చర్యం లేదు. అంతగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందింది. సక్సెస్ హేజ్ మెనీ ఫాదర్స్ అనే సామెత చందంగా.. ఇవాళ హైదరాబాదు నగరంలో హైటెక్ సిటీ బాగా అభివృద్ధి చెంది ఉన్నదంటే.. అందుకు అనేక మంది నాయకులు, అనేక పార్టీలు క్రెడిట్ తమదే అని క్లెయిమ్ చేసుకోవచ్చు.అంతా తమ ఘనతే అని ఎందరు క్లెయిం చేసుకున్నా.. కానీ.. అభివృద్ధికి సానుకూల వాతావరణం సహజంగా లేని ఒక నగరంలో తలకిందులుగా తపస్సు చేసినా.. ఇలాంటి ఎవ్వరూ చేయలేరు అని కూడా గుర్తుచుకోవాలి. ఏదో ఒక రీతిగా, ఎవరో ఒకరి పుణ్యాన హైదరాబాదు నగరం, హైటెక్ సిటీ ప్రాంతం ఆధునికతరపు అభివృద్ధికి ఆనవాలుగా ఎదిగినదని అనుకుందాం. మరి ఆ ఆధునిక నగరాన్ని, ఆ నగరానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను కాపాడడంలో ప్రభుత్వం ఎంత మేర సక్సెస్ అవుతోంది. ఈ ప్రాంత జీవుల బతుకు సవ్యంగానే సాగుతున్నదా? ఎంత దుర్లభంగా మారుతున్నది? ఏయేవేళల్లో ఎంతటి దురవస్థల పాలవుతున్నారు? వారి జీవితాల్ని సులువుగా మార్చడానికి ప్రభుత్వానికి ఏమైనా పట్టింపు ఉన్నదా? లేదా? అనేది కీలకమైన అంశం.చిన్న ఉదాహరణ తీసుకుందాం. హైదరాబాదు హైటెక్ సిటీలో ఇన్ ఆర్బిట్ మాల్ ప్రాంతం ఉంటుంది. ఆధునిక నగరంలో ఇదొక అద్భుతమైన ప్రాంతం. చుట్టూ ఐటీ కంపెనీలు, అత్యాధునిక నివాస సముదాయాలు విలసిల్లే ప్రాంతం. పగలంతా ఆ వాతావరణమే మనకు కనిపిస్తూ ఉంటుంది. పొద్దు వాలుతున్న కొద్దీ.. జీవితం దుర్భరంగా మారుతూ ఉంటుంది. కేవలం ట్రాఫిక్ నరకం ఒక్కటే కాదు. నిజానికి ఈ ప్రాంత ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడానికి నిత్యం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి కూడా. కానీ%ౌ% సాయంత్రం దాటుతున్న కొద్దీ అసలు రోడ్లు అనేవే కనిపించవు.అక్కడ ప్రతి రోడ్డు మీద స్ట్రీట్ ఫుడ్ దుకాణాలు వెలుస్తుంటాయి. ఈ ప్రాంతంలో వందల దుకాణాలు సాయంత్రం వెలిసి, తెల్లవారే సరికెల్లా మాయం అవుతాయంటే చాలా తప్పు చెప్పినట్టు. హైటెక్ సిటీ మొత్తం ప్రాంతంలో వేల దుకాణాలు వెలుస్తుంటాయని అన్నప్పటికీ అతిశయోక్తి కాదు. ఈ దుకాణాలను కేవలం పేదల బతుకుతెరువుగా చూడడానికి కూడా వీల్లేదు. అలాంటి చిన్న చిన్న ధరల తోపుడు బళ్ల దగ్గరినుంచీ.. స్టార్ హోటల్ ను తలపించే ధరలతో రోడ్డు మీద వడ్డించే తిండి కారా?నాలు అనేకం ఇక్కడ హఠాత్తుగా సాయంత్రాలు వెలుస్తుంటాయి.ఇక అక్కడినుంచి జాతర మొదల వుతుంది. ఆయా దుకాణాల చుట్టూ ఈగల్లా జనం ముసురుతుంటారు. నేల ఈనినట్టుగా ముసిరే జనం. తిన్నవి, వదిలేసినవి, ఆ పేపర్ ప్లేట్లు, యూజ్ అండ్ త్రో ప్లాస్టికు ప్లేట్లు ఎక్కడివక్కడ చిందరవందరగా దర్శనమిస్తూ ఉంటాయి. మొత్తంగా దేశంలోనే అత్యంత ఆధునిక నగరప్రాంతాల్లో ఒకటిగా గుర్తింపు ఉన్న హైదరాబాదు హైటెక్ సిటీ ప్రతి సాయంత్రమూ ఒక మురికివాడగా మారిపోతూ ఉంటుంది. విశాలంగా ఉండే రోడ్లు ఉదయం వేళల్లో ఎంతో అందంగా కనిపిస్తాయి. పగలంతా ట్రాఫిక్ తో కిటకిటలాడుతాయి. సాయంత్రం అవుతున్న కొద్దీ అసలు ఇక్కడ రోడ్డు ఉన్నదనే ఆనవాళ్లే కనిపించనంతగా దుకాణాలు వెలియడమూ, వాటి చుట్టూ జనం మూగడమూ.. ప్రతి దుకాణం చుట్టూతా ఒక చెత్త దిబ్బ తయారు కావడమూ జరుగుతూ ఉంటుంది.ఇదే హైదరాబాదు నగరంలో ఒక టూవీలర్ వెళుతోంటే.. ఎదురుగా మరో టూ వీలర్ రావడం కూడా కష్టంగా అనిపించే ఇరుకు సందులు కలిగినటువంటి మురికి వాడలు ఉన్నాయి. అలాంటి ఇరుకు సందులలోనే కోట్లాది రూపాయల వ్యాపారాలు ప్రతి నిత్యం జరుగుతూ ఉండే.. వ్యాపారకూడళ్లు ఉన్నాయి. నిజం చెప్పాలంటే అలాంటి ప్రాంతాల్లో కూడా ఇంత ఘోరమైన వాతావరణం, అశుభ్రత, మురికివాడల తరహా పోకడ మనకు కనిపించదు. కానీ.. ఎంతో ఆధునికం, మోడర్న్ అని భావించే హైటెక్ సిటీ ప్రాంతం మాత్రం ప్రతి రోజూ ఘోరమైన అనుభవాలను అక్కడి ప్రజలకు పంచిపెడుతూ ఉంటుంది.


### ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు?

రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక విషయాల్లో దూకుడుగా చర్యలు తీసుకుంటూ ముందుకు వెళుతోంది. కానీ.. వారికి హైటెక్ సిటీ బ్రాండ్ ఇమేజి కనిపించకపోవడం దారుణం. ఈ ప్రాంతానికి ఒక బ్రాండ్ ఉన్నదని, ఆ బ్రాండ్ ఇమేజిని కాపాడడం తమ ప్రభుత్వ బాధ్యత అని వారు పూర్తిగా మరచిపోయినట్లున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. జాతీయ అంతర్జాతీయ వేదికల మీద చాలా ఆర్భాటంగా ప్రకటనలు చేస్తుంటారు. హైదరాబాదు నగరానికి కొత్త బ్రాండ్ ఇమేజ్ తీసుకువస్తా అని అంటూ ఉంటారు. ఆయన ఆశయాలకు సలాం కొట్టాల్సిందే. కానీ.. ఇదే నగరానికి ప్రస్తుతం ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను కాపాడే ఉద్దేశం, ఆలోచన లేకుండా.. ఆ శ్రద్ధ చూపించకుండా.. కొత్తగా ఎలాంటి బ్రాండ్ సృష్టించాలని ఆయన అనుకుంటున్నారో అర్థం కాదు.ఫుట్ పాత్ ల మీద జనం నడిచేంత ఖాళీ మనకు కనిపించదు. కానీ చాలా తరచుగా.. పోలీసులు ఫుట్ పాత్ ల మీద వెలిసిన దుకాణాలను కూలగొట్టే ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. ఇవన్నీ ఏవో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పరిమితంగా జరుగుతూ ఉంటాయి. ఫుట్ పాత్ లను మాత్రమే కాదు కదా.. చార్మినార్, అబిడ్స్, కోఠి, బేగం బజార్, జనరల్ బజార్ వంటి కీలక ప్రాంతాల్లో కూడా రోడ్డును సగానికి పైగా ఆక్రమించేసుకుని, అసలు వాహనాలు వెళ్లడానికి అవకాశమే ఇవ్వకుండా.. వాహనాలు కదిలే ఖాళీ కూడా లేకుండా 'మూవబుల్' దుకాణాలు నడుపుతూ ఉంటారు.నిజానికి ఈ ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ పోలీసు వాహనం రౌండ్లు కొడుతూనే ఉంటుంది. ఈ రోడ్డు దుకాణాలకు చక్రాలుంటాయి. పోలీసు వాహన సైరన్ వినపడగానే.. కాస్త వెనక్కి నెడతారు.. ఆ వాహనం క్రాస్ చేయగానే నడి రోడ్డు మీదికి తెస్తారు. ఇదే క్రమం. ఇలాంటి వాటిని ప్రభుత్వం ఏం చేస్తోంది?

### రేవంత్ ముద్ర కూల్చివేతలే కదా?

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పరిపాలనలో ఈ ఏడాదికాలంలో తన ముద్ర ఏం చూపించారని అడిగితే ఎవరికైనా ముందు గుర్తుకు వచ్చేది కూల్చివేతల సంగతి మాత్రమే. ఎడాపెడా కూల్చివేతలు మాత్రమే రేవంత్ ముద్ర అని ఎవరైనా

# ఇక.. దేశమంతా ఒకే సమయం!



న్యూఢిల్లీ, సమయపాలనను ప్రామాణికం చేసే చర్యలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అన్ని అధికారిక, వాణిజ్య వేదికల వ్యాప్తంగా భారతీయ కాలమానాన్ని(ఐఎస్‌టీ) మాత్రమే ఉపయోగించడాన్ని తప్పనిసరి చేసేందుకు సమగ్రమైన నిబంధనలను ప్రభుత్వం రూపొందిస్తోంది. ఇందుకు సంబంధించి ఫిబ్రవరి 14 వరకు ప్రజల నుంచి అభిప్రాయాలను కేంద్ర వినిమయ వ్యవహారాల శాఖ కోరింది. న్యాయ, పరిపాలన, వాణిజ్య, అధికారిక పత్రాలకు ఐఎస్‌టీని మాత్రమే ఏకైక ప్రామాణిక కాలమానంగా పాటించేందుకు ఒక న్యాయపరమైన స్వరూపాన్ని నెలకొల్పాలని లీగల్ మెట్రాలజీ(ఇండియన్ స్టాండర్డ్ టైమ్) రూల్స్, 2024 ఆశిస్తున్నాయి. వాణిజ్యం, రవాణా, ప్రజా పాలన, లీగల్ కాంట్రాక్టులు, ఆర్థిక కార్యకలాపాలతో సహా అన్ని రంగాలలో భారతీయ కాలమానాన్ని తప్పనిసరిగా ఉపయోగించాలని ముసాయిదా నిబంధనలు చెబుతున్నాయి.అధికారిక, వాణిజ్య అవసరాల కోసం ఐఎస్‌టీ కాకుండా వేరే కాలమానాలను సమయానికి సూచనగా ప్రస్తావించడాన్ని నిషేధించడంతోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలలో ఐఎస్‌టీని ప్రదర్శించడం తప్పనిసరి అని ముసాయిదా నిబంధనలు తెలిపాయి. టెలీ కమ్యూనికేషన్లు, బ్యాంకింగ్, రక్షణతో సహా కీలక జాతీయ మౌలిక సదుపాయాల రంగాలతోపాటు రానున్న 5జీ, కృత్రిమ మేధ వంటి కొత్త సాంకేతిక రంగాలలో నిర్దిష్టమైన సమయపాలనను పాటించేలా చూడడమే ఈ ప్రతిపాదన ప్రధాన ఉద్దేశం. ఖగోళ శాస్త్రం, సముద్రయానం, శాస్త్రీయ పరిశోధనలు, ప్రభుత్వ ముందస్తు అనుమతి ఉన్న రంగాలకు మాత్రం ఇందులో నుంచి మినహాయింపు ఉంటుందని ఆయన చెప్పారు.

# సూర్యాపేటలో మరో పరువు హత్య

సూర్యాపేట, సూర్యాపేటలోని మామిల్లగడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి హత్యకు హత్యకు గురయ్యాడు. పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాలవ కట్టపై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పిల్లల మర్రికి చెందిన నవీన్, కృష్ణ స్నేహితులు. తరచూ పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి వస్తూ పోతున్న కృష్ణ నవీన్ సోదరి భార్గవిని ప్రేమించాడు. వీరి ప్రేమను భార్గవి తల్లిదండ్రులు అంగీకరించలేదు. దీంతో ఆరు నెలల క్రితం భార్గవిని కృష్ణ కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడు. భార్గవి, కృష్ణ ఇద్దరూ సూర్యాపేటలో కాపురం పెట్టాడు. ప్రేమ పెళ్లిని నిరాకరించిన భార్గవి తల్లిదండ్రులు వారిని విడదీసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. కులాంతర వివాహం చేసుకున్న బంటిపై భార్గవి సోదరుడు నవీన్ కక్ష పెంచుకున్నాడు. ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో మహేష్ అనే మిత్రుడి నుంచి ఫోన్ కాల్ అందుకున్న కృష్ణ భార్యకు ఫోన్ ఇచ్చి బయటకు వెళ్లాడు. రాత్రి లేట్ అయినా కృష్ణ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. సూర్యాపేట జనగాం క్రాస్ రోడ్ నుండి పిల్లల మర్రికి వెళ్లే మూసి కెనాల్ కట్టపై కృష్ణ మృతదేహం పడి ఉంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కృష్ణ బంధువులు పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. దుండగులు మృతుడి మెడకు ఉరి వేసి చంపినట్లు గుర్తులు కన్పిస్తున్నాయి. మృతుడి ఒంటిపై కమిలిన గాయాలున్నాయి. నిందితులను గుర్తించేందుకు పోలీసులు గాలిస్తున్నారు. భార్గవి సోదరుడు కోట్ల నవీన్ హత్యకు పాల్పడ్డట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు కృష్ణ పలు కేసుల్లో నిందితుడుగా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ హత్యకు ప్రేమ వివాహమే కారణమా, లేక పాత కక్షలే కారణమా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# చైతన్య విద్యాసంస్థలకు భారీ షాక్

హైదరాబాద్, మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఆహార భద్రతా విభాగం అధికారులు రద్దు చేశారు. గత శుక్రవారం శ్రీచైతన్య కిచెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేల మందికి భోజనం తయారు చేస్తున్న వంటగదిలో పాడైపోయిన ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు తేల్చారు. ఈ వంటగది నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఆహారం సరఫరా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్నే హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నట్లు నిర్ధారించారు. కిచెన్ మొత్తం అపరిశుభ్రంగా ఉండడంపై ఆహార భద్రతా విభాగం అధికారులు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు చేస్తూ ఉన్నతాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. వంటగదిలో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి ఆహారం తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వైభవంగా నాగోబా జాతర

ఆదిలాబాద్,ఆదివాసీల ఆరాధ్య దైవం, మెస్రం వంశీయుల కులదైవమైన కేస్లాపూర్ నాగోబా భక్తుల పూజలు అందుకొనున్నాడు. వారం రోజులపాటు భక్తుల రాకతో కేస్లాపూర్ కిటకిటలాడనుంది. పుష్య అమావాస్య రోజున అర్ధరాత్రి పవిత్ర గంగాజలంతో నాగోబా అభిషేకం తర్వాత మహాపూజ ప్రారంభించి నాగోబా జాతర ప్రారంభం కానుంది. అందుకోసం మెస్రం వంశీయులు ఈనెల 10వ తేదీన కేస్లాపూర్ నుంచి గంగాజల పాదయాత్ర చేపట్టి వందల మైళ్ళు కాలినడకన గోదావరిలోని హస్తలమడుగు వద్దకు చేరుకుంది. పవిత్ర గంగాజలాన్ని సేకరించి తిరుగు ప్రయాణంలో ముందస్తుగా చేపట్టిన ఆచార సాంప్రదాయాల్లో మొదటి ప్రధాన ఘట్టాన్ని పూర్తిచేసుకుని ఇంద్రవెల్లిలో ఇంద్రాదేవికి మహాపూజ నిర్వహించారు. ఆపై కాలినడకన పవిత్ర గంగాజలంతో మెస్రం వంశ పెద్దలు వారి వెంట మేస్రం వంశ కుటుంబాలు ఎడ్లబండ్లతో కుటుంబ సమేతంగా కేస్లాపూర్ లోని మర్రిచెట్ల వద్దకు చేరుకున్నారు. శనివారం నుంచి రెండు రోజులపాటు మర్రిచెట్ల వద్దనే బస చేసి సాంప్రదాయ ఆచార కార్యక్రమాలను కొనసాగిస్తారు. ఈనెల 28వ తేదీ నాడు కేస్లాపూర్ లోని నాగోబా ఆలయ ప్రాంగణంలోని గోవాడ వద్దకు చేరుకుని, గంగాజలంతో నాగోబా ఆలయానికి మెస్రం వంశీయులు చేరుకుంటారు. ఆలయ శుద్ధి తర్వాత అర్ధరాత్రి నాగోబాకు పవిత్ర గంగాజలంతో అభిషేకం నిర్వహించి మహాపూజ ప్రారంభించనున్నారు. అనంతరం నాగోబా జాతర ప్రారంభం కానుంది. నాగోబా జాతర ఏర్పాట్లపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఎండోమెంట్ అధికారులు,ఇతర జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై అధికారులు పనులు పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేలా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా నాగోబా జాతరకు సంబంధించిన పరిసర ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. మర్రిచెట్టు ప్రాంతం, కోనేరు, గోవాడ్, తై బజార్, స్టాల్స్, దేవాలయ ప్రాంతం, తదితర ప్రాంతాలలో చేపడుతున్న పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాట్లు, చేపట్టవలసిన పనుల వివరాలను వివిధ శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు.

### త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ రాజార్షి షా

ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. ఆయా ముఖ్యమైన శాఖలకు సంబంధించిన విధులను షిఫ్ట్ ల వారిగా కేటాయించడం జరిగిందనీ, వారం రోజుల పాటు జరిగే నాగోబా జాతరలో సంబంధిత అధికారులు విధులు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ముఖ్యమైన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భక్తులకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని, ప్రశాంతంగా దైవదర్శనం చేసుకొని, తిరుగు ప్రయాణం చేసేంతవరకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. జాతరకు పొరుగున ఉన్న మహారాష్ట్రతో సహా సుదూర ప్రాంతాల నుండి ఉన్నతాధికారులు, ఆదివాసీ మెస్రం వంశీయులు, తదితర భక్తులు ఈ జాతరకు తరలివస్తారని అన్నారు. సమీక్షలలో అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మహా జాతర నాగోబా జాతర అని, ఈ జాతరను అందరి సమన్వయంతో విజయవంతం చేయాలనీ అన్నారు. ముఖ్యంగా జాతరకు సంబంధించి ప్రతి బస్ కు నాగోబా జాతర నిర్వహించు స్టిక్కర్లను అతికించాలని, నాగోబా జాతర అన్ని జిల్లాలకు తెలిసేలా అన్ని బస్టాండ్ లలో, బస్‌లకు స్టిక్కర్లు వేయాలని తెలిపారు. ముఖ్యంగా జాతరలో హోటల్స్, తినుబండారాలు, తదితర వ్యాపారులు కొనుగోలు చేయడం

అగ్రనేత తెలుగు దినపత్రిక RNI No : TELTEL/2015/66279


# బీఆర్ఎస్‌లో గుబులు రేపుతున్న ఆ రెండు జిల్లాలు




హైదరాబాద్,లీడర్ లేరు.. పార్టీని ముందుండి నడిపించే నాయకుడు కరువయ్యాడు. ఆ ఎఫెక్ట్‌తో కేడర్ చెల్లాచెదురవుతున్న పరిస్థితి.. దాంతో స్థానిక సమరం లో పోటీ చెద్దామంటే.. గెలుస్తామన్న గ్యారంటీ లేకుండా పోయిందంట. ఆ భయమే గులాబీ దండు గుండెల్లో దడ పుట్టిస్తోందంటున్నారు. ఆ క్రమంలో యుద్దానికే ముందే ఓటమి అంగీకరించినట్లు లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు ముందే బిఅర్ఎస్ కు ఓటమి భయం పట్టుకుందంట. ఎన్నికల యుద్దంలో దిగడానికి అభ్యర్థులే కరువయ్యారంటున్నారు. అసలు గులాబీ పార్టీల్లో అంత గుబులు రేపుతున్న జిల్లా ఏది?కొమురం భీమ్ , మంచిర్యాల జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికల భయం బీఅర్ఎస్‌ను వణికిస్తోందంట. ఒకవైపు సర్కార్ ఎన్నికల నిర్వహణకు సిద్దమవుతోంది. కాని ఎన్నికలంటేనే కారు పార్టీ భయపడుతోందట. కొమరం బీమ్, మంచిర్యాల జిల్లాలో ఐదు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇందులో నాలుగు అసెంబ్లీ స్థానాలలో గులాబీ పార్టీ ఓడిపోయింది. ఒక ఆసిఫాబాద్‌లో ఆ పార్టీఎమ్మెల్యే కోవ లక్ష్మి ఉండగా.. సిర్పూర్ టి నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఉన్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, బెలంపల్లిలో ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూరు ఎమ్మెల్యేగా వివేక్ వెంకటస్వామి ఉన్నారు. ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే. ఇక పెద్దపల్లి ఎంపీగా వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణ కొనసాగుతున్నారు.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో కారు పార్టీ ఘోర పరజయాన్ని చవి చూసింది. వరుస ఓటములతో కారు పార్టీ పరిస్థితి ఆ పార్టీ నేతలకే అర్థం కాకుండా తయారైందంట. ఇప్పటికే ఆ పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. క్యాడర్, లీడర్లు హస్తం గూటికి చేరడంతో గులాబీ పార్టీ దాదాపు ఖాళీ అయిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఆ పార్టీకి మాజీ ఎమ్మెల్యేలు తప్పితే వారి వెంట నడిచే నాయకులు పెద్దగా లేరంటున్నారు. సిర్పూర్ టీ మాజీ ఎమ్మెల్యే కోనప్ప కూడా కారు దిగి హస్తం నీడకు చేరిపోయారు.ఆ రెండు జిల్లాలో ఉన్న బీఅర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు కూడా నియోజకవర్గంలో కనిపించడం లేదట. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్ మూడు నెలలకోసారి కూడా సెగ్మెంట్లో అడుగు పెట్టడం లేదట.. కేడర్‌కి కనీసం కాంటాక్ట్‌లో కూడా లేరంట. మాజీ ఎమ్మెల్యేలు దుర్గం చిన్నయ్య, దివాకర్ రావులు సైతం ఏదో పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో కనిపించడం తప్పితే కేడర్‌తో అంటిముట్టనట్లు వ్యవహరిస్తున్నారట. సిర్పూర్ లో మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ ఉన్నా.. ఆయన గెస్ట్ లీడరే అంటున్నారు. ఒక ఎమ్మెల్యే కోవ లక్ష్మి తప్పితే.. మిగితా వాళ్లేవరు పార్టీని పట్టించుకోవడం లేదట.ఇలాంటి పరిస్థితుల్లో సర్పంచ్, ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగితే పోటీ దిగాలంటే కూడా నాయకులు వణుకుతున్నారట. ఓటమి చవిచూడటానికి ఎందుకు ఎదురు వెళ్లాలని నాయకులు మాజీ ఎమ్మెల్యేలను ప్రశ్నిస్తున్నారట. అసలే కాంగ్రెస్ అధికారంలో ఉంది. ప్రజాపాలనతో ప్రజలకు రోజురోజుకి చేరువవుతుంది. ఆ పార్టీని తట్టుకుని నిలబడలేమంటున్నారట బిఅర్ ఎస్ నాయకులు.. పోని పార్టీ కోసం పోటీ చేద్దామంటే.. సొంత పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేల పై ఉన్నా వ్యతిరేకత ప్రజల్లో తగ్గలేదట. అందుకే స్థానిక సమరమంటేనే జంకుతున్నాయంట గులాబీ శ్రేణులు.ఓటమి తప్పదని తెలిసీ చేతి చములు వదిలిచ్చుకోవడం ఎందుకుని ద్వితీయ శ్రేణి నాయకులు భయపడుతుంటే.. మాజీ ఎమ్మెల్యేలు మాత్రం మేకపోతు గాంబీర్యం ప్రదర్శిస్తూ ఎన్నికలలో తమదే గెలుపని తెగ బీరాలు పోతున్నారంట. అదేమంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పై అప్పుడే వ్యతిరేకత పెరుగుతోందని.. విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తూ పార్టీ శ్రేణులను స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. వారి ధీమాను చూసి బీఆర్ఎస్ కార్యకర్తలే నవ్వుకుంటున్న పరిస్థితులు రెండు జిల్లాల్లో కనిపిస్తున్నాయి. మరి స్థానిక సంస్థల ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యేల ధీమా ఎంత వరకు నిజమవుతుందో? అసలు వారికి అభ్యర్థులు దొరుకుతారో? లేదో చూడాలి.

# 'బండి సంజయ్.. బీజేపీ భావజాలం ఉంటేనే అవార్డ్ ఇస్తారా?'

హైదరాబాద్: తెలంగాణలో మరోసారి రాజకీయం వేడెక్కింది. కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతలు కౌంటరిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలకు ఇందిరమ్మ పేరు పెడితే తప్పేంటని ప్రశ్నించారు. అలాగే, నక్సలైట్లకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వొచ్చు కానీ.. పద్మ అవార్డులు ఇవ్వడానికి పనికి రారా? అని ప్రశ్నలు సంధించారు.కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..'బండి సంజయ్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి. పథకాలకు ఇందిరమ్మ పేరు పెడితే తప్పేంటి?. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తిని పద్మా అవార్డులకు ప్రతిపాదిస్తే తప్పా. నక్సలైట్ భావజాలం అయితే అవార్డులు ఇవ్వరా?. మావోయిస్టులకు ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్‌లు ఇవ్వొచ్చు కానీ, పద్మా అవార్డులకు పనికి రారా?.లెఫ్ట్ భావజాలం ఉన్న ఈటల రాజేందర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికోసం ప్రయత్నం చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అంటే ఈటల కూడా బీజేపీ అధ్యక్ష పదవికి అనర్హుడా?. ఈ విషయం బండి సంజయ్ చెప్పాలి. బండి సంజయ్ వ్యాఖ్యలు గద్దర్‌ను అవమానిస్తున్నట్లు ఉన్నాయి. గతంలో ప్రగతి భవన్ ముందు గద్దర్‌ను నిలబెట్టి కేసీఆర్ అవమానిస్తే.. ఇప్పుడు పద్మా అవార్డుల విషయంలో బండి సంజయ్ అవమానిస్తున్నారు అంటూ ఘాటు విమర్శలు చేశారు.ఇదే సమయంలో బండి సంజయ్‌కు ఎంపీ చామల కిరణ్ కూడా కౌంటర్ ఇచ్చారు. తాజాగా ఎంపీ కిరణ్ మీడియాతో మాట్లాడుతూ..'గద్దర్ భావజాలానికి సంబంధించి బండి సంజయ్ మాట్లాడటం



హాస్యాస్పదం. బీజేపీ భావజాలం ఉన్నవారికి మాత్రమే అవార్డ్ ఇస్తారా?. గద్దర్ అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన వ్యక్తి. బీజేపీ పాట పాడిన వారు.. బీజేపీ గొంతు పలికిన వారికి ఇకపై అన్నీ అన్నట్టు బండి సంజయ్ మాటలు ఉన్నాయి. గద్దర్‌పై బండి సంజయ్ మాట్లాడిన మాటలను విత్ డ్రా చేసుకోవాలి అని కామెంట్స్ చేశారు. మరోవైపు.. బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా గాంధీ భవన్ దగ్గర ఆయన దిష్టి బొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దగ్ధం చేశాయి. ఈ సందర్భంగా గద్దర్‌పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు పలువురు కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఈ క్రమంలో గద్దర్ అభిమానులకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాజకీయంగా వైరుధ్యంతో పార్టీలో అసంతృప్తి



జగిత్యాల, నేతల మధ్య సయోధ్య లేకపోవడంతో పనులు సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దీనికితోడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి. ఎమ్మెల్యే సంజయ్‌కు పొసగకపోవడంతో పార్టీలో ఏకాభిప్రయం కానరావడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఏడాది గడిచినా జిల్లాస్థాయి నామినేటెడ్ పోస్టు భర్తీకాకపోవడంపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో ఇష్టారాజ్యంగా పాలన సాగుతుండడంతో అటు ప్రజలు, ఇటు అధికారులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు.జగిత్యాల నియోజకవర్గ పరిధిలో రెండు మార్కెట్ కమిటీలు ఉండగా, రెండింటికి పాలకవర్గాలను ఇంత వరకు నియమించలేదు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరడంతో రాజకీయాలన్నీ తారుమారు అయిపోయాయి. ఎమ్మెల్సీగా కొనసాగుతున్న జీవన్‌రెడ్డి జగిత్యాల, రాయికల్ మార్కెట్ కమిటీ చైర్మన్లతో పాటు, పాలకవర్గానికి కొందరు కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకుల పేర్లను ఏడాది క్రితమే ప్రభుత్వానికి ప్రతిపాదించారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మరికొందరి పేర్లను ప్రభుత్వానికి ప్రతిపాదించారు. దీంతో చిక్కుల్లో పడ్డ అధికారులు ఎవరినీ ఎంపిక చేయకుండా వదిలిపెట్టారు. వడ్ల కొనుగోలుకు సంబంధించి రెండు సీజన్లు పూర్తయి, మూడో సీజన్ ప్రారంభమైనా ఇంకా కమిటీల ఏర్పాటు జరగకపోవడంపై రైతులు, కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎంపిక విషయంలోనూ తీవ్రమైన జాప్యం నెలకొన్నది. జిల్లాస్థాయి పోస్టు కావడంతో మూడు నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పదవిని ఆశిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో ధర్మపురి నియోజకవర్గానికి చెందిన బ్రాహ్మణ కమ్యూనిటీకి చెందిన ఒక సీనియర్ నాయకుడికి చైర్మన్ పోస్టు కట్టబెట్టాలని ప్రభుత్వ విప్ ప్రయత్నించారు. అలాగే, కోరుట్ల నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు సైతం అదే పదవిని ఆశిస్తూ వచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని దళిత వర్గానికి చెందిన సీనియర్ కార్యకర్తకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రతిపాదించారు. అయితే, సదరు దళిత నాయకుడికి పదవి ఇవ్వడం ఇష్టంలేని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం నుంచి కొనసాగుతున్న మరో నాయకుడి పేరును ప్రతిపాదిస్తూ సిఫారస్ చేశారు. దీంతో చైర్మన్ ఎంపికలోనూ ప్రతిష్టంభన ఏర్పడింది. గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి భర్తీ విషయంలో చక్రం తిప్పిన జగిత్యాల ఎమ్మెల్యే తన రాజకీయ ప్రత్యర్థి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నిర్ణయాన్ని విజయవంతంగా అడ్డుకున్నట్లు తెలుస్తోంది. కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జితో ఉన్న బంధుత్వాన్ని ఆసరాగా చేసుకొని, చొప్పదండి ఎమ్మెల్యే, ధర్మపురి ఎమ్మెల్యేను ఒప్పించి, ఎమ్మెల్యే ప్రతిపాదించిన దళిత వర్గానికి చెందిన నాయకుడికి కాకుండా, తన సామాజిక వర్గమైన కోరుట్ల నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడి పేరును ప్రతిపాదించినట్లుగా సమాచారం.

# అక్రమ వలసలదారులపై ఉక్కుపాదం

వాషింగ్టన్, అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తూ..ప్రత్యేక విమానాల్లో వారిని స్వదేశాలకు పంపించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. అమెరికా సార్వభౌమత్వాన్ని పరిరక్షించడానికి అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. యూఎస్‌లో చట్టవిరుద్ధంగా ఆశ్రయం పొందుతున్న తమ పౌరులను వెనక్కి పిలుపించుకోవడానికి ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకొని మాకు సహకరించాలి' అని వైట్‌హౌస్ పేర్కొంది. అయితే ఈ చర్యలను ముందుగా వ్యతిరేకించిన కొలంబియా అనంతరం వెనక్కి తగ్గి అగ్రరాజ్యం పెట్టిన నిబంధనలకు అంగీకరించిందని వైట్‌హౌస్ పేర్కొంది. కొలంబియా వెనక్కి తగ్గి స్వదేశానికి తిరిగి వచ్చిన పౌరులను ఆహ్వానించడంతో తాము ఆ దేశంపై విధించిన సుంకాలు, పలు ఆంక్షలను నిలిపివేయనున్నట్లు అమెరికా ప్రకటించింది. 'అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను ప్రత్యేక విమానాల్లో వారివారి స్వదేశాలకు పంపడానికి అగ్రరాజ్యం అనుసరిస్తున్న తీరుపై పలు దేశాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఇలా వలసదారులను తీసుకొచ్చే విమానాలను తమ దేశంలోకి అనుమతించమని కొలంబియా తేల్చి చెప్పింది. 'కొలంబియా వలసదారులను తీసుకువచ్చే అమెరికా విమానాలను దేశంలోకి ప్రవేశించకుండా నిషేధిస్తున్నా' అని ఆ దేశాధ్యక్షుడు గుస్తావో పెట్రో ఇటీవల పేర్కొన్నారు. వలసదారులను గౌరవంగా పంపించేందుకు అమెరికా నిబంధనలు రూపొందిస్తేనే వాటిని అనుమతిస్తామన్నారు. ఇప్పటికే అమెరికా సైనిక విమానాలను వెనక్కి పంపించినట్లు చెప్పారు. వలసదారులను నేరస్థులుగా చిత్రీకరించకుండా, అమెరికా పౌర విమానాల్లో పంపిస్తేనే వాటిని తమ దేశంలోకి



అనుమతిస్తామని పెట్రో పేర్కొన్నారు.దీనిపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కొలంబియా ఉత్పత్తులపై సుంకాలు 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. కొలంబియన్ ప్రభుత్వ అధికారుల వీసాలను వెంటనే రద్దు చేస్తానని అన్నారు. ఈ చర్యలు ఆరంభం మాత్రమే అని.. తమ నిబంధనలను పాటించి ప్రపంచ దేశాలు తమ పౌరులను తిరిగి వెనక్కి ఆహ్వానించకపోతే వారిపై మరిన్ని సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. మరోవైపు అమెరికా అనుసరిస్తున్న విధానంపై బ్రెజిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలా వలసదారుల చేతులకు సంకెళ్లు వేసి పంపించడాన్ని తీవ్రంగా పరిగణించింది.

# దోమల నివారణ.. జీహెచ్ఎంసీ కొత్త ప్లాన్, ఏంటది




హైదరాబాద్,హైదరాబాద్‌లో సాయంత్రం అయితే చాలు గంట లేదా రెండు గంటలపాటు దోమలు వీరవిహారం చేస్తున్నాయి. వాటికి బయటపడి ఆ సమయం లో చాలా మంది ఇళ్లలో తలుపు తీసిన సందర్భాలు లేవు. జీహెచ్ఎంసీ పరిధిలో చాలా ప్రాంతాలకు దోమల సమస్య వెంటాడుతోంది. వాటిని కంట్రోల్ చేసేందుకు మాస్టర్ ప్లాన్ చేస్తోంది బల్దియా.దోమల నివారణకు ప్రతీ ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది జీహెచ్ఎంసీ. అయినా కంట్రోల్ కావడం లేదు. కాకపోతే నిధులు మాత్రం భారీ ఎత్తున ఖర్చు చేస్తున్నారు. అయినా ఫలితం దక్కలేదు. సీజన్ మారగానే షరామామూలే. దీనిపై బల్దియా ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇంతకీ జీహెచ్ఎంసీ కొత్త ప్లాన్ ఏంటి? కొంతలో కొంతైనా ఉపశమనం కలుగులుతుందా?ప్రతీ రోజు సాయంత్రం ఐదున్నర నుంచి ఏడున్నర వరకు దోమలు వీర విహారం చేస్తున్నాయి. గతంలో వీటి నివారణకు హాట్ ఫాగింగ్ ఉపయోగించేవారు. ఇప్పుడు కోల్డ్ ఫాగింగ్‌ని వినియోగించాలని ఆలోచన చేస్తోంది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా పరీక్షలు చేశారు. అవి మంచి ఫలితాలు సాధించాయి. రేపు మాపో జీహెచ్ఎంసీ పరిధిలో వాటిని విస్తరించాలని భావిస్తోంది.దోమల నివారణకు గతంలో హాట్ ఫాగింగ్ విధానాన్ని చేపట్టింది జీహెచ్ఎంసీ. దాని స్థానంలో కోల్డ్ ఫాగింగ్ విధానాన్ని తీసుకురానుంది. దోమల నివారణకు అమ్రపాలి కమిషనర్‌గా ఉన్నప్పుడు కోల్డ్ పద్దతిని తీసుకొచ్చారు. సౌతిండియాలో తొలిసారి ఈ విధానాన్ని గతేడాది అక్టోబర్‌లో ప్రవేశపెట్టారు. చాలా ప్రాంతాల్లో సక్సెస్ అయ్యింది కూడా. ఈలోగా ఆమె ఏపీకి ట్రాన్స్‌ఫర్ అయ్యారు.ప్రస్తుత కమిషనర్ ఇలంబర్తి ఈ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి రేపో మాపో శాస్త్రవేత్తలతో భేటీ నిర్వహించాలని ఆలోచన చేస్తున్నారు. ఆ తర్వాత కొత్త టెక్నాలజీ పద్దతిని ప్రవేశపెట్టవచ్చా? లేదా అనేది తెలియనుంది.నీటి ద్వారానే ఈ విధానాన్ని అమలు చేయవచ్చు. కొంత మోతాదు నీటిలో రెండు శాతం డెల్టామెత్రిన్ దోమల మందును కలిపి, యంత్రాలతో గాల్లోకి వ్యాపింప చేయాలి. నీటి బిందువులు గాలిలో పొరలా ఏర్పడి దోమలను అంతం చేస్తాయి. వీటి వల్ల ఎలాంటి అనారోగ్యం సమస్యలు తలెత్తవు. గతంలో ప్రశాసన్ నగర్‌లో ప్రయోగం చేశారు. మంచి ఫలితాలు వచ్చినట్టు తేలింది.దోమల నివారణ కోసం హాట్ ఫాగింగ్ పద్దతికి ప్రతీ ఏటా జీహెచ్ఎంసీ 25 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోంది. డీజిల్ ద్వారా హాట్ ఫాగింగ్ చేసేది. డీజిల్ కొనుగోలు విధానంలో అవినీతి జరిగినట్టు కమిషనర్ దృష్టికి వచ్చింది. ఈ క్రమంలో శాస్త్రవేత్తలతో మాట్లాడి కోల్డ్ విధానాన్ని తీసుకురావాలన్నది బల్దియా ప్లాన్. దీనివల్ల డెంగ్యూ, మలేరియా వ్యాధులను కొంతైనా అరికట్టు వచ్చని ఆలోచన చేస్తోంది.

## గుంతలు లేని రోడ్లు లక్ష్యంగా కృషి చేస్తున్నాం

ఏలూరు, రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు లక్ష్యంగా పని చేస్తున్నామని ఏపీ రోడ్డు రహదారులు, భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు . దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలంలో బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటించారు. పెరికీడు వంతెన వద్ద చింతమనేని ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు. పెరికీడు పెదపాడు రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే చింతామనేని ప్రభాకర్‌తో కలిసి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిపరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ... 53 వేల కిలోమిటర్ల ఔఆః రోడ్లు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. 65శాతం పనులు పూర్తి అయ్యాయని చెప్పారు. 2014-2019 మధ్య లో మాత్రమే రహదారుల నిర్మాణం జరిగాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయంలో రూ.7334 కోట్లు మాత్రమే పనులు జరిగాయని చెప్పారు. రాష్ట్రంలో రూ. 1061కోట్ల మరమ్మతుల పనులు చేపట్టామన్నారు.. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 65 శాతం రహదారి నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు 12,200 కిలోమిటర్లు పూర్తి చేశామని తెలిపారు. జంగిల్ క్లియరెన్స్ కూడా చేసి పనులు చేస్తున్నామన్నారు. గతంలో మన రోడ్లను ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పరిశీలించి వాళ్ల రాష్ట్రంలో కూడా అమలు చేయడానికి ప్రయత్నాలు చేసే వారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయంలో మన రోడ్లపై పక్క రాష్ట్రాల నాయకులు జోకులు కూడా వేశారని చెప్పారు. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా రూ.3014 కోట్లతో పనులు చేస్తున్నామన్నారు.

# మావోయిస్టుల నిర్మూలనలో కేంద్రం పైచేయి

న్యూఢిల్లీ, దేశంలో అశాంతికి కారణమని చెబుతున్న మావోయిస్టుల అంశాన్ని పరిష్కరించడం అంటే వాళ్ళను నిర్మూలించడమేనని ప్రధాని మోడీ, అమిత్ షా చాలా కాలంగా భావిస్తున్నారు. అందుకే నక్సల్స్ నిర్మూలనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. అడువులను జల్లెడ పట్టిస్తున్నారు. అర్బన్ నక్సలైట్లుగా గుర్తించిన వారిని సైతం అంతమొందిస్తున్నారు. కేసులతో వేధిస్తున్నారు. నక్సల్స్‌కు ప్రజాదరణ లేకుండా చేయడం, వారిని మట్టుపెట్టడం అన్న లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోంది. సమస్యఎంతటి తీవ్రమైనదైనా, దాన్ని సరిగా అర్థం చేసుకోకపోతే అది మరింత జటిలం కావచ్చు. సాయుధ దళాలు అడవుల్లోకి బాగా లోపలికి చొచ్చుకుపోగలుగుతున్నవి. ప్రభుత్వ సాయుధ బలగాలకు నక్సలైట్లకు మధ్య దూరం నానాటికీ తగ్గిపోతోంది. మావోయిస్టుల ప్రధాన స్థావరాలకు సమీపంలో బలగాలు చేరిపోతున్నాయి. అందుకు ప్రజల మద్దతు కూడా దక్కుతోంది. కారణమేమంటే ఇన్‌ఫార్మర్ల పేరుతో మావోయస్టులు అమాయక గిరిజనలను అంతమొందిస్తున్నారు. ఇది వారికి మింగుడు పడడం లేదు. ఇంతకాలం దుర్భేద్యమనుకున్న ప్రాంతాలన్నీ సైనిక బలగాలు స్వాధీనపరచుకుంటున్నాయి. అమిత్ షా అన్నట్లుగా మావోస్ట్ పార్టీ కావచ్చు..వారి ఉద్యమం కావచ్చు...'అంతిమ ఘడియల్లో' ఉన్నట్టు చెప్పుకోక తప్పదు. బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఆదివాసులు, పేదప్రజలు, దళితులే మావోయిస్టులకు సానుభూతిపరులుగా ఉన్నారు. చాలా సందర్భాలలో ఆయా సానుభూతిపరులు సైతం ఎన్‌కౌంటర్లలో బలవుతున్నారు. మావోయిస్టుల ఏరివేత పేరిట భద్రతా దళాల అణచివేత చర్యలపై పౌర సమాజంలో పెద్దగా ఆందోళన వ్యక్తం కావడం లేదు. నిజానికి ప్రజల సమస్యలను ఎత్తుకున్న సమయంలో పీపుల్స్ వార్‌కు ప్రజల అండదండలు లభించాయి. రిక్రూట్‌మెంట్ దక్కింది. వారి పోరాటలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలు అండగా నిలిచారు. కాలక్రమంలో వారు దూరం కావడంతో మావోయిస్టుల ఉనికి కూడా కోల్పోతూ వస్తున్నారు. అందుకే దండకారణ్యంలో రక్తపుటేరులు పారుతున్నాయి. కాల్పుల మోతలతో బస్తర్ అడవులు మార్మోగుతున్నాయి. అబూజ్ మఢ్ కేంద్రంగా రెండు దశాబ్దాలుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న మావోయిస్టులను భద్రతా బలగాలు వరుస ఎన్‌కౌంటర్లలో చావుదెబ్బ తీస్తున్నాయి. గత ఏడాదిగా జరుగుతున్న ఎదురుకాల్పుల ఘటనల్లో ఇప్పటివరకు మూడు వందలకు పైగా మావోయిస్టులు హతమైనట్లు పోలీసుల రికార్డులు చెబుతున్నాయి. ఈ ఏడాది ఆరంభంనుంచీ గత ఇరవై రోజుల్లోనే మూడు ఎన్‌కౌంటర్లలో 44 మందికి పైగా మావోయిస్టులు అసువులు బాశారంటే పోలీసులు ఎంతలా పైచేయి సాధించారో అర్థం చేసుకోవచ్చు. దండకారణ్యాన్ని చుట్టుముట్టి కాల్పులకు పాల్పడుతున్న సాయుధ బలగాలకు వెరచి గత ఏడాది కాలంలో సుమారు 850 మంది మావోయిస్టులు లొంగిపోగా, పోలీసులు మరో 400 మందికి పైగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు, సిఆర్‌పిఎఫ్, కోబ్రా బలగాలు సంయుక్తంగా 'ఆపరేషన్ కగార్' పేరిట సాగిస్తున్న ముప్పేట దాడికి సాంకేతిక పరిజ్ఞానమూ తన వంతు సహకారం



అందిస్తూండటంతో మావోయిస్టులు మూల్యం చెల్లించుకోక తప్పడం లేదు. కాకులు దూరని కారడవిలో 650కి పైగా బేస్ క్యాంపులు ఏర్పాటు చేసుకుని, భద్రతా బలగాలు గాలింపు జరుపుతున్నాయి. మావోయిస్టుల జాడ తెలియగానే విరుచుకుపడి మట్టుబెడుతున్నాయి. అబూజ్ మఢ్ అడవుల్లో మావోయిస్టుల జాడ పసిగట్టడంలో జిల్లా రిజర్వ్ గ్రూపు (డిఆర్‌జి)లదే కీలకపాత్ర. ముల్లును ముల్లుతోనే వెలికి తీయాలన్న ఉద్దేశంతో.. లొంగిపోయిన నక్సలైట్లను ఉపయోగించుకుని, మావోయిస్టుల జాడ కనిపెట్టేందుకు ఏర్పాటు చేసిందే ఈ డిఆర్‌జి. దట్టమైన అడవిలో ఏది ఎక్కడుందో డిఆర్‌జిలకు కొట్టినపిండి కావడంతో గాలింపు చర్యలలో వారినే ముందుభాగంలో ఉంచుతున్నారు. ఇప్పటివరకూ జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో డిఆర్‌జిల సహకారం వల్లనే పోలీసులు పైచేయి సాధించారంటే అతిశయోక్తి కాదు. ఒకప్పుడు నక్సలిజం అనేక రాష్ట్రాల్లో ఊడలూనుకుని, ప్రభుత్వాలను గడగడలాడించిన మాట వాస్తవం. నక్సలైట్లు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ, పోలీసులపైన, ఇన్ఫార్మర్లపైన మెరుపుదాడులు జరిపి మట్టుబెడుతూ పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేశారు. నక్సలైట్ల తుపాకులకు ఎందరో ప్రజాప్రతినిధులు బలైన సంఘటనలు కోకొల్లలు. ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సైతం సాయుధ పోరాట దాడులతో విలవిల్లాడింది. కారణాలేమైతేనేం, ఉభయ తెలుగురాష్ట్రాల్లో నక్సలైట్ల జోరు తగ్గి, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్ వంటి రాష్ట్రాలకు విస్తరించింది. అడపాదడపా భద్రతాదళాలపై గెరిల్లా దాడులు చేస్తూ, మావోయిస్టులు ఉనికిని చాటుకుంటున్నారు. కేంద్రంలో మూడో దఫా అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం మావోయిస్టులను తుడిచిపెట్టేందుకు కంకణం కట్టుకున్నట్లు చత్తీస్‌గఢ్ అడవుల్లో చోటు చేసుకుంటున్న వరుస ఎన్‌కౌంటర్లను బట్టి తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చి నెలలోగా మావోయిస్టులనుంచి చత్తీస్‌గఢ్‌కు విముక్తి కల్పిస్తామంటూ కేంద్ర హోం మంత్రి చేస్తున్న ప్రకటనలను కూడా ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలి. తెలంగాణతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో కమ్యూనిస్టులు గతంలో సాయుధ పోరాటం చేశారు. వారు ప్రజల్లో ఉంటూ పోరాడారు. కాలక్రమంలో రాజకీయం మారింది. కమ్యూనిస్టులు కూడా మెల్లగా అంతమవుతున్నారు. సరళీకరణ ఆర్థిక విధానాల కారణంగా ప్రజలు బతుకుదెరువు కోసం దేశాన్ని దాటేస్తున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com